

# డాక్టర్ రాజేంద్రప్రసాద్ ★★★

మనదేశంలో ఒక్కొక్క మహోద్యమం, ఒక్కొక్క మహానాయకుణ్ణి దేశానికి సమర్పించింది. బార్డోలీ సర్దారును సమర్పించినట్లు, చంపారన్ రాజేంద్రబాబును బహూకరించింది.

ఒక ప్రజాస్వామిదేశంలో, ఒక వ్యక్తి చేరుకోగల చివరిమెట్టు, పెద్దగౌరవం, ఆ ప్రజాస్వామిక ప్రభుత్వానికి అధిపతిగావడం ఒక్కటే. అంతకంటే అధికమైన గౌరవం, అధికారం మరొకటుండదు. అట్టాటి వున్నత స్థానాన్నే నేడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధిష్టించబోతున్నారు. స్వాతంత్ర్యభారతావని తొలి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డ గౌరవం డాక్టర్ ప్రసాద్ గారికే దక్కింది.

రాజేంద్రబాబుస్వరాష్ట్రంబీహార్. స్వగ్రామం సరన్ జిల్లా జిరడీయా గ్రామం. సాధారణమధ్య తరగతి కుటుంబం.

విద్యార్థిదశఅంతా కలకత్తాలో గడచింది. ఈదశలో యింత మేధావి యిండియాలో మరొక్కరుండరేమో అంటాడు ప్రఖ్యాత రచయిత యూసఫ్ మెహరాలి. ఇంగ్లీషు, హిస్టరీ ఎకనమిక్స్‌లో అసమానపాండిత్యాన్ని సంపాదించాడు. ఆతరువాత న్యాయవాదవిద్యలో ప్రవేశించాడు. విద్యార్థిదశలో రాజేంద్రుని నిశిత మేధస్సుకు, అసమాన ప్రతిభకు ఒక్కటే నిదర్శనం. బీహారు, బర్మా, బెంగాల్, ఒరిస్సా, అస్సాం రాష్ట్రాలన్నింటికి కలసివున్న కలకత్తా విశ్వవిద్యాలయంలో, బెంగాల్ రాష్ట్రవిద్యార్థిని దాటిపోయి, పరీక్షల్లో ప్రధమబహుమతి అన్యరాష్ట్రవాసుని వరించినగౌరవం డాక్టర్ రాజేంద్రబాబుకే దక్కింది.

## విద్యార్థి ఉద్యమ నాయకుడు


సాధారణంగా చదువులో ముఖ్యమైనవిద్యార్థి రాజకీయాలలో ఆసక్తి చూపడం, అందులో కలగొల్పించడం అరుదు. కాని మన రాజేంద్రుడు ఆసాంప్రదాయానికే అతీతుడయ్యాడు.

డాక్టర్ ప్రసాద్ అప్పుడు విశ్వవిద్యాలయ చదువులో వున్నాడు. 18 సం॥ వయస్సు. బెంగాల్ విభజనను రద్దుచేయుమనే ఆందోళన ప్రజ్వలించివుండినది. మనడాక్టరు రక్తముపుడుకెక్కింది. ఊరుకుండలేకపోయ్యాడు. 1902లో బీహార్ క్లబ్ పేర విద్యార్థులను కేంద్రీకరించాడు. ఆతరువాత విద్యార్థులలో పనిచేస్తూ, 1906 లో పాట్నాయందు విద్యార్థి మహాసభను జరిపారు. అంటే ఆరోజులలోనే విద్యార్థి వుద్యమాన్ని నిర్మించి, విద్యార్థులలో రాజకీయబీజాలు వెదజల్లి తర్వాతజరిగిన స్వాతంత్ర్యోద్యమానికి పునాదులు తయారుచేసిరన్నమాట !

## రాజేంద్రబాబు - గాంధీజీ

డాక్టర్ ప్రసాద్ బీహారులో ఎదురులేనిలాయరు. పాట్నా హైకోర్టులో ప్రాక్టీసు యాయనకే. న్యాయవాదిగా పేరుకొన్ని వెలుగొందుతుండేవారు. చంపారన్ జిల్లాలో నీలిమండిదార్ల బాధలు మిక్కుటమయ్యాయి. వాటినివారణకు మహాత్మ

—తరువాయి 2 పేజీలో




26 తేదిన ఆపదవినుండి విరమించనున్న ఆఖరు గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి


# జమీన్ రైతు

2 అణాలు 'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

| సంపుటి 21 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక: 1 |
| --- | --- | --- |

స్వతంత్ర భారత ప్రధాని నెహ్రూపండితుడు

# భారత రిపబ్లిక్ తొలి అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్

(మొదటి పేజీ కొరవ)

గాంధీకింకేగం ఒట్టుకున్నారు. 24 గంటలలో ఆ రాష్ట్రం వదలివెళ్ళవలసిందిగా గాంధీజీకి నోటీసు అందజేసింది ప్రభుత్వం. మహాత్ముడు దాన్ని ధిక్కరించగా, ప్రాసిక్యూషన్ కు ప్రత్యర్థియైంది గాని, ప్రభుత్వం దగ్గరాకి తప్పలేదు. గాంధీజీ సత్యాగ్రహంగా ఒక విచారణకమిటీ వేయబడింది. ఈ సమయంలో రాజేంద్ర ప్రసాద్ న్యాయవాద వృత్తికి రాజీనామా పెట్టి, ఉద్యమంలో గాంధీజీకి చేదోడు వాదోడుగా సేవచేశాడు. రాజేంద్రప్రసాద్ లేకుంటే యీ ఉద్యమంలో ఒక్కడుగుకూడా ముందుకు సాగేది కాదని గాంధీజీయే అన్నాడు. ఇదే రాజేంద్రప్రసాద్ ప్రత్యక్షంగా రాజకీయ సంగ్రామంలోకి ప్రథమంగా దూకడం. అప్పుడు రాజేంద్రప్రసాద్ లెక్కన బ్యాంకులో 15 రూ నిల్వ వుండేదట!

## 1920 ఉద్యమం

1920లో, ప్రభుత్వ విద్యాసంస్థలను బహిష్కరించమనే గాంధీజీ ప్రబోధం వినబడింది. అప్పుడే పాట్నా యూనివర్సిటీ సెనేట్ కు సిండికేటుకు సభ్యుడుగావుంటుండిన రాజేంద్రబాబు ఆ సభ్యత్వాలకు వెంటనే రాజీనామానిచ్చి బీహార్ విద్యాపీఠం పేర ఒక జాతీయ విద్యాసంస్థను నెలకొల్పి దానికి వైస్ ఛాన్సలర్ గా పనిచేశాడు. ఆ విద్యాపీఠం 650 అనుబంధ విద్యాసంస్థలు కలిగి, 65 వేలమంది విద్యార్థులు విద్యనభ్యసించుచుండిరి.

## బీహార్ భూకంపం

చంపరాన్ సత్యాగ్రహం రాజేంద్రప్రసాద్ ను రాజకీయాలలో ప్రవేశపెడితే, బీహార్ భూకంపం ఆయనను ప్రజాసేవకుడుగా అఖిల భారతానికి పరిచయంచేసింది. భూకంపం ప్రళయంకరి 1934 జనవరి 15 తేదీ సంభవించింది. అప్పటికి రాజేంద్రప్రసాద్ జైల్లో వున్నాడు. జైలులో డాక్టర్ ప్రసాద్ ఆరోగ్యం క్షీణించి ఆందోళన కలిగించింది. విచారణ కమిటీ సలహాపై ఆయనను భూకంపంవచ్చిన రెండురోజుల తర్వాత విడుదల చేశారు. కదిలితే ప్రమాదమని డాక్టర్లు భయపెడుతున్నా లెక్కచెయ్యకుండా, భూకంపంవల్ల నష్టపడినవారికి రక్షణగా నిల్చాడు. రాజేంద్రప్రసాద్ అధ్యక్షుడుగా ఒక సహాయసంఘం ఏర్పడింది. కొన్ని వారాలలోపుగనే 28 లక్షల రూపాయలు వసూలు చేయగలిగారు. ఈ సందర్భంలోనే రాజేంద్రప్రసాద్ ప్రజాసేవను సఫలంగా చేసుకొన్నారని ప్రతీతి.

## కాంగ్రెస్ తో సంబంధం.

1912 నుండి రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ సంఘంతో సభ్యుడుగాను 1922 నుండి కార్యవర్గ సభ్యుడుగాను వుంటున్నాడు. అసలు చదువుకొనే రోజులనుండి కాంగ్రెస్ తో సంబంధం కల్గి వుంటున్నాడు. 1906లో కలకత్తా కాంగ్రెస్ లో వాలంటీరుగా పనిచేశాడట. ఆ వాలంటీరుగా 28 సంవత్సరాల తర్వాత ఆమహాసంస్థకు అధ్యక్షుడైనాడు, 1935లో కాంగ్రెస్ స్వర్ణోత్సవములు జరుపుకొన్న సంతోషసమయంలో, కాంగ్రెస్ రథాన్ని రాజేంద్రప్రసాద్ గారే లాగుచుండిరి. రెండవసారిగా ఆయన 1939లో అధ్యక్షులయ్యారు. ఆ, కాంగ్రెస్ లోని వెంటాకటిపక్ష [illegible] సుభాష్ చంద్రబోస్ అధ్యక్షపదవికి రాజీనామా నివ్వ [illegible]. అవిచ్ఛిన్న సమయంలో కాంగ్రెస్ ను ఒడిదుడుకులు లేకుండా నడపగలిగింది రాజేంద్రప్రసాదే! [illegible] రాజ్యాంగ పరిషత్తుకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినందున, బహుకార్య నిర్వాహణకు [illegible] ఆరోగ్యం లేకున్నా [illegible] రాజ్యాంగ రచనా సభకు చివరవరకు అధ్యక్షుడై స్వతంత్ర రాజ్యాంగాన్ని తయారుచేయించిన గౌరవంకూడా పొందాడు రాజేంద్రుడు. ఇప్పటి నాయకులలో ఒక్క నెహ్రూ తప్పిస్తే కాంగ్రెస్ గద్దెను మూడుసార్లు అధిష్ఠించినవారు సీతారామయ్య పరోక్షంగా [illegible] వుంటుంది.

## మొదటనుండి శాంతిప్రియుడే :

గాంధీజీకి నిజమైన అనుచరుడు రాజేంద్రబాబనే ఖ్యాతివున్నది. మొదటనుండి ఆయన శాంతప్రియుడే. 1928 [illegible] సంవత్సరంలో, ఆస్ట్రియాలోజరిగిన శాంతివాదులసభకు ఆయన ఆహ్వానింపబడ్డాడు. అందులో ప్రపంచానికి శాంతి ఎంతఅవసరమో నొక్కి వక్కాణించాడట. హింసావాది మానవులైన కొందరు ఆసభను భగ్నం చేశారట. అందులో రాజేంద్రబాబుకు బలమైన దెబ్బలు కూడా తగిలాయట. ఆతరువాత మొన్న డిసెంబరులో శాంతినికేతనములో జరిగిన శాంతివాదుల సభకు ఆయనే అధ్యక్షత వహించి, ప్రపంచానికి శాంతి సందేశమివ్వడం జరిగింది.

## బహుభాషా కోవిదుడు

రాజేంద్ర ప్రసాద్ 7 భాషలలో అసమాన ప్రతిభ గలవాడు. హిందీలో విద్వాంసుడను కొండి, పర్షియన్, ఉర్దూ భాషలలో కూడా అఖండపాండిత్యం సంపాదించాడట.

## అజాతశత్రువు

పుట్టుకతోనే సాధుస్వభావుడు. నిరాడంబర ఆచ్చం పల్లెటూరివానిలాగా కన్పడుతాడు. ఎవరైనా, ఏపార్టీవారైనా వెంటనే చెప్పుకోవచ్చు. సావధానంగా వింటాడు. సహృదయంతో సమాధానమిస్తాడు. అందువల్లే ఏపార్టీవారు ఆయనను మా సింహం [illegible] అజాతశత్రువుఅంటారు.

## మనఅదృష్టం

రాజేంద్రబాబు అధికారవ్యామోహితుడు గాడు. వాటికి ఆయనకు చాలాదూరం. 1937 లో కాంగ్రెస్ అధికారాన్ని స్వీకరించ తలపెట్టినపుడు బీహార్ ప్రధానిగా వుండమనిబలవంతపెట్టినా, వినక, తన అనుచరులకు వదలిపెట్టి బయటవుండిపోయాడు. అందువల్లే బీహార్ లో ఆయనమాటకు అడ్డులేదు. ఆయన మాటంటే సుగ్రీవాజ్ఞ. తప్పని సరియైనప్పుడు కేంద్రప్రభుత్వంలో వ్యవసాయ, ఆహారశాఖ మంత్రిగా కొంతకాలం వుండినాడు.

"పండితుడు, న్యాయవాది, పరిపాలకుడు, విద్యావేత్త, గ్రామసేవకుడు, ప్రజాప్రియుడు" మగు రాజేంద్రబాబులాంటి నిస్వార్థపరుని [illegible] సర్వాధికార సమన్విత స్వతంత్ర భారతావని తొలి అధ్యక్షుడుగా నుండడం మన అదృష్టం. అధ్యక్షుడుగా పదికాలాలపాటు ప్రజలకు సేవచేయుటకు తగినంత దీర్ఘాయువు, శక్తి, ఉత్సాహములను ప్రసాదించుగాకయని ప్రార్థిస్తున్నాము.


త్వరలో రానున్నవి ★★

ప్రతిభావారి చిత్రములు

స్వప్న సుందరి

అంజలిదేవి — నాగేశ్వరరావు — శివరావుగారలు

నటించారు

శ్రీ లక్ష్మమ్మ

(కథ)

అంజలిదేవి - వరలక్ష్మి - శేషమాంబ - నాగేశ్వరరావు,

శివరావు - గాదేపల్లి - ప్రభాకరరావు

నటించారు

# భారతజాతి పతాక ★★★

## త్యాగశీలత, స్వచ్ఛత, వసుంధర తోటి మనబాంధవ్యాన్ని పస్ఫుటం జేయు మూడురంగుల జండా!

భారతపతాకము భారతమాతయొక్క స్వేచ్ఛా చిహ్నము. మహాత్ముని నాయకత్వమున సాగిన అహింసాయుత స్వాతంత్ర్య సమరగాథ సర్వము, ఆపతాకయందు గుప్తమైయున్నది.

రాజ్యభవనాలమీద, 1947 ఆగష్టు 15నుండి యూనియన్ జాక్ స్థానమున ప్రతిష్ఠితమైయున్న త్రివర్ణపతాకమును భారతజాతీయ జండాగా రాజ్యాంగపరిషత్తు 1947 జులై 22 తేది నాడు నిర్ణయించినది. ఆతీర్మానమునందలి పతాక నిర్వచనమున, ముదురుకుంకుమపువ్వురంగు, తెలుపు, ఆకుపచ్చ - అను మూడురంగులు అడ్డముగా సరిసమానమైన భాగములకువేయబడి, మధ్యనున్న తెలుపుభాగమున నీలపురంగులో ఒక చక్రమువేయ వలెనని చెప్పబడినది. ఈచక్రము సారనాథ్‌వద్దనున్న సింహస్తంభముపైగల ధర్మచక్రముయొక్క ఆకృతిలోనుండును. 1947 ఆగష్టు 14 వతేదిరేయి జరిగినరాజ్యాంగపరిషత్ సమావేశమునఆపతాకము మనదేశమునకు బహూకృతమొనరించబడినది.

1921 సం|| ర మహాత్ముని సహాకార నిరాకరణోద్యమము నాటనుండి వేలకొలది దేశసేవికా సేవకులచే, రాట్నముతో గూడిన త్రివర్ణపతాకం స్వాతంత్ర్య ధ్వజముగా నెగురు చుండెడిది. అప్పుడు, ఎరుపు, తెలుపు, ఆకుపచ్చ, రంగులు వుండేవి. 1931 లో భారతజాతీయ కాంగ్రెస్ వాటిని కుంకుమ పువ్వురంగు, తెలుపు, ఆకుపచ్చలుగా మార్చి తెలుపు భాగమున నీలపు రంగులో రాట్నముకూడ కలిపినట్లు నిశ్చయించినది. 1933 లో, దీనినే జాతీయ జండా గా కాంగ్రెస్ తీర్మానించింది.

త్రివర్ణపతాక రాజపతాకమైనపిమ్మట చరఖా స్థానంలో అశోకచక్రం వెలసింది. ఈ మార్పు జరగటానికి ఒక కారణం, పతాకము రెండువైపుల ఒకేవిధమైనచిహ్నం వుండటం అవసరంకావటం.

సారనాథ్ సింహ స్తంభముమీది ధర్మచక్రాన్ని ప్రతిష్ఠించడంలో అనేకవిషయాలు గమనించబడ్డాయి. తాడూ కదురూ తీసివేస్తే, దాదాపు చరఖా—చక్రాలు రెండూ ఒకటే. కళావిలసితంగా కనిపించడమేగాక, ధర్మచక్రం ప్రాచీన భారత సంస్కృతీ సాంప్రదాయాలను ప్రదర్శిస్తున్నది.

భారతదేశమందేగాక, చైనా, టిబెట్, తదితర ఆసియాదేశాలన్నింటిచేత, స్మరింపబడే మహనీయుడైన అశోకుని స్ఫురణకు తెస్తుంది.

ఆచార్య సర్వేపల్లిరాధాకృష్ణ వివరీకరించినట్లు అశోకచక్రము ధర్మచక్ర ప్రతినిధి. చలనరహితమయిన పతనమనియు, చలనసహితమైనది సజీవమై తనరారుననియు సూచించును, శాశ్వత పరిభ్రమణకారమైన ధర్మమును ప్రకటించునదియే అశోకుని ధర్మచక్రము. ఆచార్యుడన్నట్లు, కాషాయవర్ణము త్యాగశీలాన్ని, తెలుపుస్వచ్ఛతను, ఆకుపచ్చ సర్వజీవాధారమైన వసుంధరతోటిమన బాంధవ్యాన్ని తెలియజేయుచున్నవి.

రాజ్యాంగపరిషత్తులో తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పండితనెహ్రూ ఇట్లువక్కాణించాడు.

"ఈపతాకం ఒకసామ్రాజ్యానికి చెందింది కాదు, సామ్రాజ్యవాద పతాకం కాదు. అన్యులెవ్వరికైనా అధికారంవహించే పతాకం కాదు. దానిదర్శన భాగ్యంపొందే ప్రతివారికి అది స్వాతంత్ర్యాన్ని సూచిస్తుంది. ఈజండాఎంతోదూరం వెడుతుంది. ఎక్కడకేగినాసరే,— మనదేశీయులురాయబారులుగావున్న ప్రదేశాలకేగాదు, దూరపు సముద్రాల దాటుకొని మనపడవలువెళ్ళే ప్రతిచోటా, మన పతాకమెంత సందేశాన్ని అందజేస్తుంది. ఆ దేశవాసులకు స్వాతంత్ర్యతా సందేశం, భారతభూమి విశ్వమందలి అన్ని దేశాలతోనూ చెలిమికలిగి మెలగదలచినదనే మైత్రిసందేశాన్ని, స్వాతంత్ర్యాన్ని కోరే ప్రజలకెవ్వరికైనా, భారతభూమి సాయపడ సంసిద్ధమను సందేశాన్ని అందజేయగలదు."

నెహ్రూ తర్వాత మాట్లాడిన శ్రీమతి సరోజినీ దేవి ఇలా అన్నది:

"ఈజండాక్రింద ఇతడు రాకుమారుడు, ఇతడు రైతుబిడ్డ అను భేదములేదు. ఇతడు శ్రీమంతుడు, ఇతడు నిరుపేదయను భేదములేదు. అధికృతయున్న దిలేదు. ధర్మము, బాధ్యత, త్యాగము-వున్నవంతా ఇవే. మనం హిందువులంకానీ, క్రైస్తవులం కానీ, జైనులంగానీ, సిక్కులంగానీ, జొరాస్ట్రియనులంగానీ మరెవరంగానీ- మన భారతజనని అఖండమైన ఒకే హృదయం, అవిభాజ్యమైన ఒకేశక్తి. నవభారత స్త్రీ పురుషులెల్లరూ లేవండి- మనజెండాను చేతబట్టండి. లేవండి, జెండాకు జోహారులివ్వండి"


# హెచ్చరిక

నెల్లూరు కాపురస్థుడు వడ్లమూడి వెంకటసుబ్బయ్యనాయుడుగారి కుమారుడు కృష్ణయ్య యిందువలన యెల్లరకు తెలియచేయునది యేమనగా:

మాతండ్రి వెంకటసుబ్బయ్య నాయుడుగారికి నేనున్నూ వడ్లమూడి రామయ్య వడ్లమూడి ఆదిశేషయ్య అనువార్లున్నూ కుమారులమై మా జాయింటు కుటుంబంలోయాదాస్తులయందు నాకు ¼ భాగం హక్కులు కలిగివున్నవి. సదరు మా జాయింటు కుటుంబ ఆస్తులలో నెల్లూరు పాత్ స్టేషనువద్ద 30 గజముల లోపలి గల యిండ్లస్థలమును మాఅన్న రామయ్యగారు విక్రయించుటకు జమీన్ రైతు పేపరులో ప్రకటించుచున్నారు. మాకుటుంబములో తగాదాలు యేర్పడివున్నవి. జాయింటు కుటుంబ ఆస్తులను వారు ఒక్కరే విక్రయము చేయుటకు వారికి హక్కులేదు గనుక వారివల్ల పై సమాచారంబలన యిండ్లస్థలముగాని యితర జాయింటు కుటుంబ ఆస్తులనుగాని ఎవరున్నూ విక్రయములు చేయించుకోకూడదనిన్నీ అట్లు చేయించుకొనినను నా ¼ భాగములకు బద్ధులుకారాదనిన్నీ యిందువల్ల తెలియపరచడమైనది.

—వడ్లమూడి కృష్ణయ్య.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. చేసిన ఆర్డరులను వెంటనేచేసి యివ్వగలము.



# భారత రాజ్యాంగ విధానము

## శ్రీ వి. యస్. వెంకటనారాయణ
ఎం. ఏ., బి. ఇడి.

### ప్రవేశిక

ఈజనవరి 26 తేది మన దేశచరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింపవలసిన దినము. నేడు మన దేశము సర్వస్వతంత్రతతో పరిపాలన సాగించుటకు మొదలిడుచున్నది. అంతేకాదు. మనవారిచే మన క్షేమమునకు ఏర్పాటుచేయబడిన రాజ్యాంగ చట్టము ప్రకారము ఇక మన పరిపాలన జరుగగలదు. ఇట్లి జరుగ నే పండుగ కాదు. చట్టము రాగానే సంతోషములేదు. చట్టమునెరిగి తెలిసిన్నట్లు చరింపగలవారు కావలెను. ఈసందర్భమున ప్రతివారును మన రాజ్యాంగచట్టములోని ముఖ్యాంశములను గమనించి, చట్టపు ప్రత్యేకతను, దానిని అమలులో నుంచి సక్రమముగ నడిపించుటకు తమకుగల బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరింపవలసిన అవసరము ఎంతేనాకలదు.

ఈచట్టము ప్రస్తుత రూపములోనికివచ్చి అనుభవయోగ్యమగుటకు మూడు సంవత్సరములైనది. ఇంతకాలము కాలయాపన జరుగుటకు రాజకీయముగ మనదేశములోని క్లిష్టపరిస్థితులు ముఖ్యకారణము. అదియునుగాక మనదేశము అధికవిస్తారము కలిగి నానావిధ ప్రాంతములలో భిన్న భిన్న అచార వ్యవహారములతో సంచరించుచున్న 33 కోట్ల జనాభాతో కూడుకొనియున్నది. వారికి తగినవిధముగ చట్టమును నిర్మించుట అనునది సాధారణమైన క్రియగాదు. అట్లు చేయుటకు అపార ప్రతిభగలిగిన మేధావులు నిశితవిమర్శను చేసి బాగోగులు చర్చింపవలసిన అవసరమున్నది. కావున 11 సమావేశాలలో 165 దినముల చర్చతో ఈచట్టము ప్రస్తుతస్వరూపమునకువచ్చి సర్వాంగ సుందరముగ ఏర్పడియున్నది.

చట్టనిర్మాణము 26-11-49 తేదితో పూర్తి అయినది. ఈప్రయత్నములో మొత్తముపై వాటికి 64 లక్షల రూపాయలు ఖర్చయినవి. చిత్తుచట్టం మొదట పార్లమెంటులో ప్రవేశపెట్టబడినప్పుడు దానిలో 315 నిబంధనలును 8 షెడ్యూల్సును ఉండినవి. పార్లమెంటులో ఈచట్టముపై దాదాపు 7600 సవరణలు ప్రతిపాదింపబడినవి. ఆఖరున చట్టము పార్లమెంటు ఆమోదముపొంది ఇపుడు అందులో 395 నిబంధనలును 8 షెడ్యూల్సును ఉన్నవి. ఈచట్టమును ప్రస్తుతస్వరూపలో మెలువరించుటలో మిక్కిలి కృషిచేసినవారు ఇరువురు. శ్రీ డాక్టరు బి. ఆర్. అంబేద్కరుగారు ఒకరు శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారు ఇంకొకరు. ప్రభుత్వమువారికి చట్టము విషయములో ఏలాటి సందేహముకలిగినను శ్రీ అల్లాడిగారికే దిక్కుగ నుండిరట. కావుననే నెహ్రూపండితుడు అయనను కాన్‌స్టిట్యూషనల్ పండిట్ అని పిలిచిరి. వీరు మన నెల్లూరుజిల్లావారేయగుట మనఅదృష్టం.

### చట్టస్వరూపము

నానాదేశముల పరిపాలనావిధానములను పరిశీలించి స్వతంత్రముగ ప్రజాక్షేమమునకు మూలకందమగునట్లు చట్టము ఏర్పడియున్నది. ఈచట్టమును అనుభవమునందు బాగుగ పరిశీలించి వీలైనప్పుడు మార్పులను చేయుటకు అనుకూలముగ ఏర్పాటుచేయుచున్నారు. సందర్భము ననుసరించి ప్రభుత్వము ఫెడరల్ ప్రభుత్వముగగాని ఏకకేంద్ర పరిపాలనగగాని ఉండుటకు చట్టములో అవకాశములను ఏర్పాటుచేయుచున్నారు. ఈచట్టప్రకారము సాధారణ పరిస్థితులలో దేశపాలన ఫెడరల్ పద్ధతిలో, అనగా ఆయా ప్రాంతపు సంస్థానములు రాష్ట్రములు కొన్ని విషయములందుతప్ప కేంద్రపు పూర్తి లేక స్వాతంత్ర్యముతో వ్యవహరించు పద్ధతిలో నడుచును. కాని అత్యావసర సందర్భములలో, దేశమునకు ప్రమాదము వాటిల్లునని తోచిన పరిస్థితులలో ప్రతిరాష్ట్ర ప్రభుత్వములు విచిన్నరీతులలోపోకుండ కేంద్రప్రభుత్వ శాసనము ననుసరించి పోవలసియున్నది. లేనిచో దేశస్వాతంత్ర్యమునకే హానికలుగును. అట్టి సందర్భములలో ప్రజలు కేంద్రప్రభుత్వమునకే విధేయత చూపింపవలెను. మనదేశ పరిపాలనకు అధికారిని ప్రెసిడెంటు లేక అధ్యక్షుడు అని పిలిచెదరు. ఇక గవర్నరుజనరలు లేక వైస్‌రాయ్ అను పదవులులేవు. బ్రిటిష్‌రాజప్రతినిధికి ఇక తావులేదు. వయోజనుల వోట్ల మూలముగ ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులనుండి ఏర్పడిన మంత్రివర్గపు సలహా ననుసరించి మన యూనియన్ ప్రెసిడెంటు వ్యవహరింపవలసియున్నది. కాబట్టి ఇంతకుముందువలె ఆస్తిదారులకే వోటు లేక చదివినవారికే వోటు అను పద్ధతిప్రకారముగాక ప్రతి వయోజనునికి వోటు ఇచ్చుటచే దాదాపు 20 కోట్ల వోటర్లచే ఎన్నుకొనబడిన మంత్రివర్గము ప్రజాపాలన సాగించును అనగా ప్రజలకై, ప్రజలచే నిర్ణయింపబడిన వారిచే, ప్రజాపాలన ఇక జరుగగలదు. ఈమంత్రివర్గమువారు పార్లమెంటు సభ్యులకు జవాబుదారిగ నుండవలసియున్నది. ఈవిధముగ పార్లమెంటరీ పద్ధతిలో బాధ్యతాయుతపరిపాలన సాగించుటకు వలయు నిబంధనలను సేకరించి కూర్చుట ఎంత కష్టమైనకార్యమో ఆలోచించిన, ప్రస్తుతచట్టమును నిర్మించినవారిని ప్రశంసింపకుండ నుండజాలము.

ఈవిధమైన పాలన మనదేశమునకు క్రొత్త గాదు. ప్రాచీన కాలమునుండియు రాజులు మంత్రులసలహా ననుసరించి పాలనచేయుటయు, ప్రజల చిత్తము ననుసరించి మంత్రులను మార్చుటయు మనదేశములో ఉండేసేయుండినది. నేటిని చరిత్రము చదివియేయున్నాము. మన రాజ్యాంగ చట్టము అతిదీర్ఘమైన చట్టమగుటకు ఇంకొక కారణముకలదు. ఇతర దేశములు కొన్ని అంశములను రాజ్యాంగ చట్టములలోగాక వ్యాయశాస్త్రములో ప్రకటించియున్నారు. కాని మనదేశ ప్రభుత్వము క్లిష్టసమస్యలను ఎక్కువ పరిష్కరించవలసియుండుటచే ప్రతివిషయములోను అన్నిరకముల ఇబ్బందులను తొలగించుటకు కావలసినన్ని నిబంధనలను ఏర్పరుపవలసిన అవశ్యము ఏర్పడినది. అన్ని అంశములను చట్టములోనే అందుచే చేర్చవలసి వచ్చినది. మన రాజ్యాంగచట్టము ప్రకారము మన దేశము కొన్ని సంస్థానముల (స్టేట్సు) లేక రాష్ట్రముల యూనియనుగ ఉండును. యూనియనులో 28 సంస్థానములును, అండమాను, నికోబారు ద్వీపములును చేరియుండును. ఈ సంస్థానములను (రాష్ట్రములను) 3 రకములుగ విభజించియున్నారు. చట్టముయొక్క మొదటి షెడ్యూలులో A భాగమున కొన్ని సంస్థానములు, B భాగములో కొన్ని రకములవానిని, C భాగమున మిగిలినవానిని చేర్చియున్నారు. వీనిలో ఇంతవరకుపు గవర్నర్లు పాలింపుచున్న రాష్ట్రములును, స్వదేశ సంస్థానములును, చీఫ్ కమీషనర్లచే పాలింపబడు చుండిన రాష్ట్రములను చేరియున్నవి.

1947 వ సం॥ ఆగష్టు 15 వ తేదివాటికి మన దేశంలో గవర్నర్ల పాలనములోని రాష్ట్రములు 11, చీఫ్ కమీషనర్ల పాలనలోనివి 9, దరిదాపు 500 స్వదేశ సంస్థానములు వుండినవి. ఈస్వదేశసంస్థానములు చిల్లర చిల్లరగ దేశమందు అచ్చటచ్చట వెదజల్లబడియుండినవి. వానిలో కొన్ని బ్రిటిష్ దేశపు విస్తీర్ణముగల్గినవికూడ వుండినవి. అట్లే కొన్ని ఎకరముల విస్తీర్ణముమాత్రమే గల్గినవికూడ నుండినవి. మొత్తముపైన దేశపు విస్తీర్ణములో సగము విస్తీర్ణము సంస్థానముల మొత్తముపై గాల్యముగనుండి ఇందు దేశపు మొత్తములో 100 కి 27 వంతున జనాభాయుండినది. మనదేశమును బ్రిటిష్ వారు వీడినప్పుడు ఈస్వదేశ సంస్థానములు ప్రత్యక్షముగ బ్రిటిష్ రాజపరిపాలనక్రిందనే యుండినవి. కేంద్ర శాసనసభకు వానిపై శాసనములు చేయు బాధ్యతగాని, మరియే యితర అధికారము గాని లేకుండెను. హిందూదేశపు స్వాతంత్ర్యమును తెలియచేయుచు బ్రిటిష్ ప్రభుత్వమువారు శాసించిన చట్టములో ఈ స్వదేశ సంస్థానములకు యూనియనునకుగల సంబంధమును నిర్వచింపక సందిగ్ధముగనే వదలిపెట్టిరి. దీనివలన మనయూనియన్ ప్రభుత్వమునకు ఒక గడ్డుసమస్య ఏర్పడినది. కాని కాంగ్రెస్ మహానాయకులును అపూర్వ ప్రతిభాసంపన్నులును సర్దారు అను అన్వర్థనామధేయులును అగు సర్దార్ పటేల్ గారు దీనిని సవ్యముగ, చతురముగ, చాకచక్యతతో తీర్చిరి. వీరి కృషిమూలమున 500 సంస్థానములును 16 సంస్థానములుగ సమీకరింప బడినవి. వానిలో చట్టపు మొదటి షెడ్యూలున 9 సంస్థానములు B భాగములోను మిగిలిన 7 సంస్థానములను C భాగములోను ఉదహరించియున్నారు. చట్టప్రకారము ఈ సంస్థానములన్నియుకూడ యూనియను లోని యితర సంస్థానములతో (స్టేట్లతో) సమాన హోదా కలిగియున్నవి.

క్రొత్తసంస్థానములను యూనియన్‌లోకిచేర్చుటకుగాని ఇతర పద్ధతులలో విభాగముచేయుటనుగాని పార్లమెంటు శాసనముచేయగలుగునట్లు చట్టములో నిబంధన చేర్చబడియున్నది.

### పౌరసత్వము

మన యూనియన్ ప్రభుత్వమునకు ఒకే పౌరసత్వము నిర్వచింపబడియున్నది. దీనికై నిక్కచ్చిగ ఏనిబంధనలునుగాని చట్టము చెప్పుటలేదు. అట్టి నిబంధనలను పార్లమెంటుచర్చించి ప్రవేశపెట్టవలసినట్లు వదలిపెట్టబడినవి. కాని చట్టము

—కొరవ 14 వ పేజీలో



రాజ్యాంగ రచనాసంఘానికి సారథ్యం వహించిన మేధావి
డాక్టర్ అంబేడ్కర్

అబ్బ! ఎన్నాళ్లకు?
నెల్లూరు కాఫీహోటల్సులో
మరొక క్రొత్తదనం??
మా
కోమలవిలాస్
ఓపన్ గార్డన్ సెక్షను
ప్రారంభోత్సవము
26-1-50
ఇండియన్ రిపబ్లిక్ రోజు
మా అభిమానులు - ప్రోత్సాహకులు
విరామంగా-పరిశుభ్రమైన ఫలహారాలు
భుజించడమే మా ఆశయం
ఇట్లు,
జి. సుందరరామరెడ్డి.

# భాషారాష్ట్రాల అవతరణ సంస్థానాలను సమాధి చేస్తుంది......

★

## నిరంకుశ రాక్షసికి గోరీకడుతుంది....

★★★

# ఆనాడే నిజమైన రిపబ్లిక్!



శ్రీ కె. సభా

### ప్రజాస్వామికమంటే...

ఎందరో ఎన్నివిధాలుగానో నిర్వచించుకోవచ్చు. వివిధవర్గాలు తమకనుకూలాలైన సమన్వయాలతో విపరార్థాలు చెప్పకోవచ్చు. వివిధ పార్టీలు తమ ఆశయాలకు అనుగుణమైన పదజాలాలతో విశదీకరించుకోవచ్చు.

అన్నివర్గాలను అన్నిపార్టీలను దృష్టిలోవుంచుకొని వాస్తవిక పరిస్థితులను అవలోకనం చేసుకొని, గత చరిత్రనంతా పరిశీలించుకొని ఏది ప్రజాస్వామికమని ఆలోచించుకొని దానిని నిర్వచించబూనుకుంటే ప్రతివ్యక్తికి కుల మత సంకుచితాలకు అతీతమై, వర్గవిభేదాలకు బహుదూరమై, ఆర్థికంగా హెచ్చుతగ్గులు ఎంతమాత్రంలేని, సాంఘికంగా విభేదాలు ఎక్కడాన కనబడని, రాజకీయంగా నిజమైన శ్రామికులకు (కృత్రిమ విజ్ఞానంలోగూడా) ప్రాతినిధ్యమిచ్చే, వైజ్ఞానిక రంగంలో ప్రతివ్యక్తి స్వేచ్ఛగా ప్రయోగమించే వాతావరణంగల్గిన, నైతికంగా త్యాగమే ఆదర్శంగా, నిర్మాణమే కార్యక్రమంగా ఆచరణలో వుండగలిగిన వ్యవస్థ నిజమైన ప్రజాస్వామికానికి సాక్షియని చెప్పవచ్చు, చెప్పకతప్పదుగూడా.

ఈ ప్రజాస్వామికంలోని 'స్వాతంత్ర్యం' అన్న పదాన్ని నిర్వచించబూనుకుంటే ఇట్లుల- అంటే నిజమైన శ్రామికుల పురోభివృద్ధికి, స్వేచ్ఛకు ఆటంకంరాని పరిహద్దులతో, పరిమితులతో, వీలైనంత విశాలవంతమై, అన్యుల- అంటే సామాన్యప్రజల బాగుకు అడ్డుతగలని పరిపూర్ణ స్వేచ్ఛగలిగి, అన్యమతాలకు అడ్డురాని, పరిహసించని మతస్వేచ్ఛతో, అన్య శ్రామికవర్గాలకు విఘాతంకల్గించని, కించపరచని వర్గహక్కులతో, అన్యభాషలను అణచివేయదలచని మాతృభాషను పరివ్యాప్తినొందించుకునే పరిపూర్ణ హక్కుతో జీవించగలిగిన వాతావరణాన్ని, పరిస్థితులను, సమస్త రంగాలలో పురోగమించడానికి అనువైన అవకాశాలను కల్పించుండడమే స్వాతంత్ర్యమని చెప్పవచ్చు.

ఈలాంటి ప్రజాస్వామికాన్ని, ఈలాంటి స్వాతంత్ర్యాన్ని పొందగలిగిన అవకాశాన్ని యిముడ్చుకోగలిగిన విశాలత్వాన్ని సృష్టించుకొన్న లేక కల్పించుకొన్న దేశమే రిపబ్లిక్ అవుతుంది.

ఇందులో ఏభాగానికైనా భిన్నంగాగానీ, ఏసిద్ధాంతానికైనా లోపంగాగానీ ఏర్పడే రిపబ్లిక్ నామమాత్రమని చెప్పకతప్పదు.

ఈనాడు మనకులభించిన, లేక మనం (మన ప్రతినిధులు) కల్పించిన రిపబ్లిక్‌లో సామాన్య వ్యక్తిస్వాతంత్ర్యం ఎంతవరకు పోషించబడింది అన్న సమస్యను చర్చించబూనుకుంటే అందులో కొన్ని ప్రధానాంశాలు లోపించాయని చెప్పవంలో విచారించేదు.

నిజమే. అందరూ అనుకుంటున్నట్లు వాస్తవంగాకూడా మన రిపబ్లిక్ స్థానం జగత్తులో అత్యంత ఆశాజనకమైనది. అపూర్వ ప్రతిభావంతుడు, సాంఘిక సమరయోధాగ్రేసరుడు, అనన్య మేధావి మన డాక్టర్ అంబేద్కర్ గారి రచన అతేయమైంది. మహామహులక్పష్టి అంగీకృతమైంది.

కానీ అన్నిరంగాలలోను అన్నివర్గాల సమాన ప్రతిపత్తిని, ప్రాతినిధ్యాన్ని పొందడానికి రిపబ్లిక్ అవతరించడంతోటే అవకాశాలుగూడా అవతరించక పోతున్నాయి.

### ఎక్కడ చిక్కు?

సంస్థానాల విలీనీకరణ జరిగిందంటున్నారు. నిజమే. పటేల్ గారి పట్టుదల, రాజకీయ దురంధరతవల్లా సంస్థానాధీశుల కిరీటాలు నేలవాల్లాయి కాని అవి కనబడకుండా నేలవున్నాయి. దాని గుర్తులు ప్రజాస్వామికాన్ని వెక్కిరిస్తూనే వున్నాయి. ఏదో రూపంలో రాజరికం ప్రజాస్వామికమనే రిపబ్లిక్ చేత కొద్దిగానో గొప్పగానో పోషించబడుతూనే వుంటుంది.

ఈ విధానమే భాషారాష్ట్ర అవతారణకు కొరకరాని కొయ్యగా అడ్డుతగులుతున్నది.

### ఆంధ్రరాష్ట్రం అవతరిస్తే....

నవభారత చరిత్రలో ప్రజాస్వామికానికి తొలి పునాది వేయబడుతుంది. దక్షిణ భారతంలోని సంస్థానాధికారాలు సమాధిచేయబడుతాయి. నిరంకుశానికి నిజమైన గోరీలు ఆనాడే కట్టబడుతాయి.

అందుకే రాజాజీవంటి మేధావి నైజామును గురించి దూరదృష్టితో విడదీయరాని ఏకప్రాంతమన్నాడు. ఈ ఏక ఖండం నిరంకుశం నిలిపోయిన పోనుంకాదని ఎవరనగలుగుతారు? ఈ నైజామును విడగొట్టడమే ప్రజాస్వామికానికి, కాంగ్రెస్ ప్రాథమిక సూత్రమైన భాషారాష్ట్ర స్వతంత్రాలకు అన్నిపరీక్షయని ఏ రాజకీయవాది కాదనగలడు?

తెలంగాణాను విడగొట్టినవాడు అటు విశాలాంధ్ర ఏర్పడ్డంతో నైజాం నిరంకుశత్వం నామరూపాలు లేకుండాపోతుంది. సంస్థానాధీశుని అధికారం ఉన్న రాజలాంఛనాలు మాసిపోతాయి అంతటితో ఆగుతుందా?

### పరిణామాలు

ఆంధ్రరాష్ట్రీకరణతో అటు కేరళరాష్ట్రం ఏర్పడుతుంది. దక్షిణాదిన బలమైన తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానాలరూపం పూర్తిగా మారిపోతుంది. అటు కన్నడుల రాష్ట్రీకరణ మైసూరు సంస్థానానికి దెబ్బతీయుంపాడుతుంది.

ఈ దెబ్బతో ఉత్తర భారతంతోపాటు దక్షిణ భారతంలో కూడా నిజమైన ప్రజాస్వామికం ఏర్పడుతుంది.

### ఎవరికీ రిపబ్లిక్?

అందరూ సంతోషించవచ్చు. నాయకులంతా సందేశాలివ్వవచ్చు. నవభారతం ఉదయించిందని సంతోషపడవచ్చు. కాని భాషాస్వేచ్ఛకు భంగం కల్గించే, అర్థంకాని 'మాంగ' భాషలో, మాతృభాషలో చెప్పకున్న మెంరలు, లేక సలహాలు, సౌకర్యాలు ప్రభుత్వం స్వయంగా వినలేని, నిజమైన వారసులులేని ప్రతినిధులతో కూడుకున్న పరిపాలనలో దక్షిణాదివారుండడంచేత వారికి రిపబ్లిక్ అవతరణలో నిజమైన ఆనందంలేదు. పరిపూర్ణ సంతోషంలేదు.

### భాషారాష్ట్రాలా? పాకిస్థానాలా?

భాషారాష్ట్రవాదనను, పాకిస్థాన్ వాదనకు మిళితంచేసి మెప్పించడానికి పూనుకొనే అతి మేధావులు విద్యావంతుల్లో సహితం కనబడ్డం విచారకరం. వీరిబుద్ధి ఎన్నివాగనుల కద్దుతుంటున్నదో. ఎన్నిటున్నులకష్టి తినగలదో ఊహాతీతంగా వుంది.

పాకిస్థాన్ ఏ ప్రాతిపదికలమీద ఏర్పడింది? ఎందుకు ఏర్పడింది? అర్థం చేసుకొంటే వీరిలా మాట్లాడలేరు.

ఒకే కేంద్ర ప్రభుత్వం క్రింద, ఒకే కేంద్ర శాసనాలకు లోబడి భాషారాష్ట్ర ప్రాతిపదికల మీద ఏర్పడ్డ రాష్ట్రాలకు పాకిస్థానుకు ఉన్న భేదం ఉత్తర దక్షిణ ధృవాలకంటే దూరమైంది. ఈ సత్యాన్ని అందరూ ఏనాడో గుర్తించారు. అంగీకరించారు. బాపూజీ వంటి విశ్వమూర్తి ఆశీర్వదించారు. కాని ఈవాదనకు విపరీతార్థాలు చెప్పకొని, ఈ అంగీకారము విపరీత రూపాలను కల్పడానికి ప్రయత్నించే వారు సహితం ఏర్పడ్డం దురదృష్టం.

### ఎవరు నిజమైన ప్రతినిధులు?

నిజమైన శ్రామికులు వారి మాతృభాషలో ప్రాంతీయ వ్యవహారాలన్నిటిని చర్చించుకొని పరిష్కరించుకొనే అవకాశం వున్నప్పుడే వారు నిజమైన ప్రతినిధులౌతారు. వారిచుట్టే తప్పనివారికి నిజమైన ప్రాతినిధ్యముంటుంది.

పండితపట్టాలు కావలసిన ప్రతిరైతుకు చదువ రాదు సరిగదా వచ్చిన మాతృభాషలో చిట్టి కొన్న దరఖాస్తు చెత్త బుట్టను చేరుకుంటుంది. దుర్భరంగా ఏ ప్లీడరుచేతనో లేక ఏ విద్యావంతుని చేతనో ఇంగ్లీషు వ్రాయించి చేతిలో పాపలానో ఖర్చుపెట్టి పైకు చేయించి పంపిన దరఖాస్తు ఏ తమిళ అధికారి దృష్టికో ... ఏ మలయాళ అధికారి కళ్ళకో కనబడే సావకాశమున్నది.

ఈలాంటి విధానంలో శ్రామికుల బాధలు వినలేని .... కష్టజీవులవి కష్ట గాథలను ఆలించలేని ప్రభుత్వం రిపబ్లిక్ ప్రభుత్వమంటే ప్రజాస్వామిక ప్రభుత్వమంటే ఎవరు ఒప్పుకుంటారు? ఒప్పుకున్నా అది సఫలమై న్యాయంతో అనిపించుకుంటుందా?

### వాయిదా దేనికి?

ఆంధ్రరాష్ట్రాన్ని వాయిదా వేయమని అగ్రనాయకులు అంటున్నారు. రిపబ్లిక్ అవతరణను వాయిదా వేస్తేనని, అది నిజమైన రిపబ్లిక్ గాదని భాషారాష్ట్రాలు అవతరించాక ఉదయించే రిపబ్లిక్కే అసలైన రిపబ్లిక్కని ఈ ఆంధ్రనాయకులు ఎందుకు కోరగూడదో విచిత్రంగా కనబడుతున్నది.

ఆర్థికంగా లోటువస్తుందనే కుంటిసాకులు చెప్పబూనుకుంటే రాష్ట్రప్రభుత్వాలకు కలిగే లోటుపాట్లను సవరించే తాహతులేని కేంద్రప్రభుత్వం అవసరమేమిటో దురూహ్యంగా కనబడుతున్నది.

లోటువున్నది నిజమైనపుడు ఈలోటును పూడ్చడానికి వెంటనే ఎందుకు తెలంగాణాను సహితం కలపగూడదు! తెలుగువారి స్వేదబిందువు

కొరక 11 పేజీలో—


## కామినియానూనె [రిజిస్టర్డు]

శిరోజములకు-మెదడుకు-అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—

## ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసును ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండె గడించియున్న యీ వాసనద్రవ్యము కొన్నిబొట్లు మీ చేతిమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమ మనో హరవాసన వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.

## నూతన రాజ్యాంగం—ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు

# "రైతుకూలీ ప్రజారాజ్యంద్వారా కోఆపరేటివ్ కామన్వెల్తు"

భారత రాజ్యాంగ చట్టం చివరిసారిగా ఆమోదించబడినప్పుడు, రాజ్యాంగ పరిషత్తులోని ప్రజాప్రతినిధులు వెలిబుచ్చిన అభిప్రాయాలను యీక్రింద యిస్తున్నాం.

—సంపాదకుడు.

### "హరిజను లీరాజ్యాంగాన్ని హర్షిస్తారు"

"ఒక్క మనదేశమేగాక ప్రపంచమంతా మనరాజ్యాంగంలో గమనించదగిన ఒక గొప్పవిషయం, దానియందు అస్పృశ్యతయున్నా అంటరానితనం రద్దుచేయబడి యుండటం భారతదేశచరిత్ర ప్రతిష్టలకు కళంకము వాపాదించునదిగా యుండెడిది. మహాఅవతారమూర్తులు, మహాత్ములు పలువురు అస్పృశ్యతనునిర్మూలింప తమశక్తి కొలది పాటుపడిరి. కాని మనదేశమందిక అంటరానితనము ఉండజాలదని ఉద్ఘాటించుటకు, ఈఉదాత్త శాసనభారము, ఈనవరాజ్యాంగమునకు అప్పగించబడినది. హరిజనులందరు ప్రీతియుక్తులై యీ రాజ్యాంగాన్ని హర్షించగలరు."

—వి. వి. మునుస్వామిపిళ్లై

* * *

### "షెడ్యూలుజాతులకు ఒకమహోజ్జ్వల భవిష్యత్తు"

ఇండియావంటి ఒకదేశపుమాట అటుంచి, ఏ దేశంలోగాని అన్నివర్గాలవారికీ సంతృప్తికరంగల రాజ్యాంగముపేర్కొనేను. కానీ మొత్తంమీద కనబడేస్వరూపం నామటుకు సంతృప్తికరంగానే వున్నదికానీ, నిరాశాజనకంగాదు. రాజ్యాంగాన్ని ఆచరణయందుంచటంలో ప్రజలు సుగుణసాధుత్వములతో నడుచుకొనినచో మానవకల్పితమైన ఈరాజ్యాంగము విజయవంతము కాగలదని నావిశ్వాసము. షెడ్యూలుజాతులకు, తెగలకును, కీనాకమహోజ్జ్వలభవిష్యత్తు నెదురుచూడుచున్నామనుటకు నాకుకావలసినంత నమ్మకమున్నది. వీలవన, దేశభవిష్యత్తు యొక్కగానీ, రాజ్యాంగముయొక్కగానీ మంచిచెడ్డలు మనచేతియందేవున్నవి."

—జయపాల్ సింగ్

* * *

ఇక, ఈరాజ్యాంగంలో సంగ్రహస్థితివల్ల క్రొత్త మనోభావం కాదని నేనిలా అంటున్నాను. ఆచరణలో సాంఘికస్థితిగతులచే నిలువునా త్రోయబడినదే అయినా, భారతభూమి చిరకాలంగా నెలకొందజేసిన ఆదర్శమేఇది. ఆ ఆదర్శాన్ని మనరాజ్యాంగంధృవపరచి భారతరిపబ్లిక్ లో మహిళల న్యాయహక్కులకు సంపూర్ణ గౌరవంలభించగలదని ప్రమాణంచేస్తున్నది."

—బేగం అయిజాజ్ రసూల్

* * *

రాజకీయమైన సంపూర్ణ స్వాతంత్ర్యం మాత్రమే గాక సాంఘికన్యాయం కూడాపొందగల్గినది. ఈ రాజ్యాంగంలో ఒకవ్యక్తికీ-మరొకవ్యక్తికీ మధ్య వివక్షతచూపబడలేదు. నీతిబద్ధులు కానంతవరకు, ప్రజాక్షేమ విరోధకాలు కానంతవరకు ప్రతిఒక్కడు సమానహక్కులు కలిగి ప్రవర్తించవచ్చు. అస్పృశ్యత ఆయాచితంగా తొలగించబడింది. ఆర్థికరంగంలోకూడా, మనం సోషలిస్టుప్రజాస్వామ్య పద్ధతిని సాధించామనే చెప్పవచ్చు. (ఆమాటలతో వ్రాయబడకపోయినా)"

—యం. అనంతశయనం అయ్యంగార్.

* * *

### "రైతుకూలీ ప్రజారాజ్యం కోఆపరేటివ్ కామన్వెల్తు"

మహాత్మాగాంధీగారి నాయకత్వంలో సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొని పోరాడి స్వాతంత్ర్యం సంపాదించిన ప్రజలు, తగినంత ప్రజ్ఞావిశ్వాసాలతో ఈ రాజ్యాంగంద్వారా క్రమక్రమంగా ప్రజాస్వామ్య ఆచరణ అనుభవాలలో ఉదాత్త ఆశయాల దేరువకు చేర్చుటకు తోడ్పడదగినశాసనమ్మిది. రైతుకూలీ ప్రజారాజ్యంలోనుంచి, గాంధీజీ ఆశించిన కోఆపరేటివ్ కామన్వెల్తు ఎప్పుడెప్పుడు వస్తుందాఅని ఎదురుచూస్తున్నాను.

కోఆపరేటివ్ కామన్వెల్తు అంటే, దేశంలో కష్టించి పనిచేసేవారిరాజ్యం — సోమరిపోతులూ, దోపిడీకారుల రాజ్యంగాదు. తమకష్టంలో బ్రతుకు గడిచే కార్మికులరాజ్యం. అభ్యుదయకరమైన సద్భావపూరితమైన సంఘానికి తమశక్తిసామర్థ్యాన్ని సరఫేశ్య ప్రజలరాజ్యం. నియంతృత్వాన్ని రూపుమాపి, ఎల్లవేళలా, ప్రజాస్వామ్యాన్ని ఆశ్రయిస్తూ కృషిచేసే ప్రజానీకపురాజ్యం"

—ఎన్. జి. రంగా.

# హరిజనులీ రాజ్యాంగాన్ని హర్షిస్తారు

# షెడ్యూల్ జాతులకు ఉజ్వల భవిష్యత్తు

### "ఒకసత్కార్యం"

అన్నివిధాలామన మొకచక్కనిరాజ్యాంగాన్ని నిర్మించామని నానమ్మిక. అసమగ్రమానవులచే నిర్మించబడినదగుటచే, దానియందు పొరబాటు లుండవచ్చు, అదిసమగ్రమైనదికాకపోవచ్చు. కాని మన మొక సత్కార్యాన్ని నెరవేర్చామనినాతలంపు. మనమంచి తలంపులనేగాక మనఆశీర్వాదాలను కూడా అందుకొనుటకు రాజ్యాంగానికి అర్హత వున్నదని నానమ్మిక"

—ఫ్రాంక్ ఆంథొని

* * *

### "భారతమహిళలకు సంతోషదాయకం"

"భారతమహిళలకు తమ జన్మహక్కైన సంపూర్ణసమానత్వం, జీవితరంగాలన్నిటియందును లభించినందుకు, వారు సంతోషాతిశయులయ్యారు.

### మహిళలకు సమానహక్కులు

"సమానహక్కులు వుండటమనేది ఒక గొప్ప విషయం. ఈ రాజ్యాంగంలో దాన్ని పొందుపరచియుండటం శ్రేయస్కరమైన విషయం. ఇండియాలో స్త్రీలకు సమాన హక్కులులేవని బయటిదేశాలవారు చెబుతుండేవారు. ఇప్పుడు మనం చెప్పవచ్చు, భారతదేశం తమ రాజ్యాంగాన్ని తామే నిర్ణయించుకొన్నప్పుడు తమ మహిళలకు సమానహక్కు లిచ్చుకొన్నారు; మరి ఏదేశంలోనైనా ఎలాగో, అలాగే" అని ఇది ఒక గొప్పవిషయం. దీనివల్ల మన మహిళలు తమ బాధ్యతను గుర్తించడమేగాక, మునుపటివలె భారతభూమి ఒక మహోన్నతదేశంగా వర్ధిల్లడేయు కలసిన భారాన్ని కూడా భుజానవేసికొంటారు.

—శ్రీమతి అమ్ముస్వామినాథన్.

* * *

# భారతమహిళలకు సంతోషదాయకం

# సోషలిస్టు ప్రజాస్వామ్యం................

# దేశజనకుని అడుగుజాడలలో ......

### "సామాన్య మానవుని పేర...."

ఒక రాజ్యాంగం వుండవలెనన్నా పోవలెనన్నా, అది సామాన్యమానవుని స్వేచ్ఛా సౌఖ్యాలకు ఏ మాత్రం తోడ్పడుతుందనే దానిమీద ఆధారపడుతుంది. సామాన్యమానవుని పేరటనే మనమీ రాజ్యాంగాన్ని నిర్మించాం. వాడిపేరటనే మనమిక్కడ సమావేశమైనాం. అతడికోసమే ఈరాజ్యాంగాన్ని ఆచరణలోపెట్టాం. అతడి పేరటనే మనం ముందంజవేస్తూ, సర్వేశ్వరుని కరుణాకటాక్ష వీక్షణాలతో, మన ఋషులు, మహామునులు, మహాత్ములు, మన మహాత్మాగాంధీ ఆశించిన లక్ష్యాన్ని చేరుకొందాం."

—హెచ్. వి. కామత్.

* * *

### "గాంధేయ సామ్యవాదం"

"ఈ రాజ్యాంగాన్ని ఆచరణయందు పెట్టుటా త్రీయంగా, మన దేశజనకుడు తలపెట్టిన మహోన్నత ఆశయాలను నెరవేర్చి, మానవప్రపంచానికి గాంధేయ సోషలిజాన్ని ఒక కానుకగా సమర్పిస్తాం"

—శ్రీమతి రేణుకారే.

* * *

### "సోషలిస్ట్ ప్రజాస్వామ్యం"

"ఈరాజ్యాంగం విస్పష్టమైన ప్రజాస్వామ్య రాజ్యాంగమని నానమ్మిక. దీనివల్ల ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించడమేగాక వారు దానిని ఉపయోగించుకొనుటకు వీలుకలిగిస్తుంది.

* * *

### "దేశజనకుని అడుగుజాడలలో"

"మనం కలలుగంటున్న సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం—అనేవాటికోసం ఆతృతపడి వాటిని సాధించాలన్నా ముందుగా మనం సుస్థిరంగా నిలబడివుండాలనే విషయం మరచిపోరాదు. అజ్ఞానం చేతగాని, దుర్బుద్ధివల్లగాని అసలు స్వతంత్రమే జారిపోతుందాన్నంతనే అది సాధ్య పడతాయి. దేశంలో అరాజకత్వాన్ని ప్రోత్సహించే కొన్ని రాజకీయపార్టీలున్నాయి. అరాజకత్వప్రాబల్యంతో, హింసతో రక్షించబడకూడని వారనమ్మికం.

మన దేశజనకుడు వేరొకవిధంగా తెలిపాడు, శాంతియుతంగా బోధించాడు. మనం ఆయనఅడుగు జాడల్లోనడచి ఆనందదాయకమైన ఫలితాలను పొందగలిగాం. మనమింతవరకు, ("త్వరగా" అని అంటున్నా) శాంతియుతంగా ఈ రాజ్యాంగాన్ని నిర్ణయించగలిగామంటే, అదిని నాయకత్వం క్రింద నడవబట్టే."

—బొంబాయిప్రధాని, బి. జి. ఖేర్.

* * *

### "పరిమాణ నిర్వాహణ"

సూకేశ్వరావు మనప్రధానికే ప్రతిపాదింప

(తరువాయి 11 వ పేజీలో)


సర్వ స్వతంత్రము

★

భారతదేశమునందు జనవరి యిరువదిఆరున స్వేచ్ఛామారుతము వీచుచున్నది.

నేడుగదా!

మనకు స్వచ్ఛందజీవనము!

నేడుగదా!

మనకందరకు హాయి!

స్వాతంత్ర్యమును ప్రసాదించిన మహాత్మునికి స్వేచ్ఛను అనుభవించుచున్న మా అభిమానులకు యివే ధన్యవాదము లు

భారతీమార్టు లిమిటెడ్,

మద్రాసు — నెల్లూరు

# లోకాభిరామాయణం

మండి జగన్నాథం

కొలంబోలో సమావేశమైన కామన్వెల్తు విదేశాంగ మంత్రుల సభ సమాప్తమయినది. ఆసే కదేశాల ప్రతినిధులు కలసిన 'ఆలోచనసమితి' ఒకటి ఏర్పడి, అది త్వరలో ఆస్ట్రేలియాలో సమావేశం అవుతుంది.

ఇంతలో గా ఆగ్నేయాసియా సమస్యల పట్ల అమెరికా వైఖరి ఏమిటో, ఈప్రాంతాల అభివృద్ధి కొఱకై ఎంత ధన సహాయం చేస్తుందో తెలిసి పోతుంది. అమెరికా అధ్యక్షుడు సూచించిన పాయింట్ ఫోర్ (నాల్గవ అంశం) పథకము అమలు పరచడానికే కొలంబో సభ జరిగిందని చెరితే, అందులో అతిశయోక్తి లేదని మా అభిప్రాయం.

ఆసియాలోని ప్రజలందరికీ ఒకవిధంగా జీవన ప్రమాణంలో, జీవితపరిస్థితులలో మార్పుకలిగి, జీవితం దుర్భరంగా లేకుండావుంటే, కమ్యూనిజంఅనే భూతముచవు బలిగాకుండా వుంటారని బ్రిటిష్ మంత్రి నోయెల్ బేకర్, కొలంబోనుంచివచ్చి, ఢిల్లీలో ప్రసంగించి చెప్పినాడు.

కమ్యూనిజం వచ్చేను, రాకపోయ్యేను, ఆసియాలో-ముఖ్యంగా ఆగ్నేయాసియాలో పేదరికం నిర్మూలం కావలెను. అభివృద్ధిపొందిన దేశములు, వెనుకబడిన దేశములకు సహాయంచేసి, వాటిని పైకి లేవదీయవలెను. లోగడ జపాను వృద్ధియైనతర్వాత చైనా, తదితర దేశాలను కూడా వృద్ధిపొందించడానికి సాయపడివుంటే, ఆసియాచరిత్ర మరొకవిధంగావుండేది. కానిజపాన్ పాశ్చాత్య సామ్రాజ్యవాదులను అనుసరించి, ఇరుగు పొరుగును అణచి, తనరాజ్యాన్ని విస్తరింప జేసుకోవాలనిచూచినదో, అప్పుడు జపాన్ తోపాటు యితర దేశాలుకూడా హోమగుండంలో పడేపరిస్థితి కలిగింది. ఇప్పుడు అమెరికా తల పెట్టినమార్గం కొత్తది. ఇంతకుమునుపు పాశ్చాత్య దేశాలు ఆసియాదేశాలను లూటీచేయడానికి పూనుకున్నవి. ఆలూటీమీద ఆధారపడి, పాశ్చాత్య దేశాలలో కాపిటలిజం బలపడింది. ఆసియా దేశాల ప్రజలు దరిద్రులైనారు. దారిద్ర్యంభరించలేక, నిరంకుశరాజ్యాలను సహించలేక ఈదేశాలు తిరుగుబాటుచేసినవి. ఏటిఫలితంగా క్రమేపి ఆసియాలో మూడుదేశాలలో కమ్యూనిస్టు రాజ్యాలు ఏర్పడినవి. రష్యాలో (రష్యాలోసగం ఆసియా), చైనా, ఇండో చైనా లో కొంతభాగం. ఇది వరకు సన్‌యత్‌సేన్ - గాంధీజీ - జగ్లుల్ పాషా (ఈజిప్టు), ముస్తఫా కెమల్‌పాషా మొదలగు నాయకులు నడిపించిన ఆసియా జాతీయోద్యమాలను అణచడానికి పాశ్చాత్య సామ్రాజ్యవాదులు విశ్వప్రయత్నంచేసి, ప్రజాస్వామికం సాధారణమైన మార్గంలో వృద్ధి పొందడానికివీలుకుండా చేశారు. పాశ్చాత్యులనువిరోధించి, రాజకీయంగా ప్రాగ్దేశ ప్రజలు ముందుకు అడుగువేశారు, వేస్తున్నారు. ప్రజాస్వామికంలేని దేశాలలో ఆర్థికంగా అంతా గందరగోళంగానే వుంటుంది. ప్రజాస్వామికంలేదుగనుక అడిగేవాడూ, చెప్పేవాడూ వుండడు. క్రమేపి ఈవాతావరణంలో కమ్యూనిజం ప్రజలను రాజకీయంగా, ఆర్థికంగా ఆకర్షించింది. రష్యాపద్ధతులను అందరూ అంగీకరించకపోవచ్చునుగాని, కమ్యూనిజం లేక సోషలిజం సూత్రములందలి నిశిష్టతను, వాటి ఆచరణయోగ్యతను ఎవరూ శంకింపజాలరు. ఇంతలో గా కాపిటలిజం పాశ్చాత్యఖండాలలోనే నైతికంగా పతనమైనది. నిరుద్యోగసమస్యను, పేదరికంసమస్యను, 'అధికోత్పత్తి' సమస్యను పరిష్కారం చేయలేక కాపిటలిజం చెప్పుతిన్నది. కాపిటలిజం గిచినగిరిదాటి ప్రభుత్వాలు అంతట కొంతవరకు ప్రయాణంచేసి, కాపిటలిస్టు దేశాలలోని ప్రభుత్వాలను ఆయాదేశాలు నిలబెట్టగలిగినవి. అంతా తారుమారుచేసే ప్రయత్నంచేసి ఫాసిస్టులు సర్వనాశనమైనారు. హిట్లరూ, హోజూ ఫాసిజమ్ వైఖరిని ప్రపంచానికి అంటించివెళ్ళినారు. ఒకవిధంగా, ప్రజాస్వామికాన్ని విరోధించిన కమ్యూనిస్టుపార్టీలు- సోవియట్ రష్యా ఫాసిజం తలఎత్తడానికి కారణభూతమైనవి. ఎట్లయితేనేమి, ఈనాటికీ తిరిగి కోలుకున్న కాపిటలిజం అమెరికారూపంలో, సోషలిజం అవలంబించేపద్ధతి బ్రిటన్ రూపంలో, కమ్యూనిజం శరణ్యమని యెంచేమార్గాలు రష్యా, చైనాలరూపంలో ప్రత్యక్షమైనవి. బ్రిటన్ పద్ధతిని అవలంబించడానికి ప్రాగ్దేశ నేడు సావకాశం తక్కువ. కాని అమెరికా - రష్యాలమధ్య సంఘర్షణలో పడిపోకుండావుండే ఒక 'మూడవ శక్తిని' సృష్టి చేయడానికి యూరప్‌కంటె ఆగ్నేయాసియా సుక్షేత్రం. ఇందులో ఈశక్తి, టర్కీలుకూడా సహకారం చేయవచ్చును. ఐతే దానిని కల్పనచేయడానికి 'కొలంబో' కాపను వారు ఏమీచేయలేరు. ఇతరులు భూమకునిచేస్తే 'కొలంబో'వారు అడ్డుపడకుండావుంటే చాలా మేలు.

ఇంతకూ చెప్పవచ్చేదేమాటంటే మాస్కో-యత్నానికి కొలంబోయత్నం ఎక్కడా సరిపోదు. మాస్కో యత్నం. ఫాసిస్టుయత్నంవలె, యుద్ధయత్నంవలె. ఏకదం శక్తివంతమూ వినియోగించే రాజకీయ- ఆర్థిక ప్రయత్నం. అది ఫాసిజం కాదు, యుద్ధంకాదు- కాని యత్నంలో వాటిని మించిన ఉద్యమం. దానిని ఎదుర్కొనడానికి బలవత్తరమైన ప్రజాస్వామికపు కోటను కట్టవలెను. దీని రక్షణకై ఆర్థికముగా సోషలిస్టు ధోరణిలో అగ్రత్తమ వేయవలెను.

అప్పుడే ఈ కోట దుర్భేద్యము కాగలదు.

★

బ్రిటిష్ ఎన్నికల సమయం దగ్గరకు వచ్చినది ఫిబ్రవరి 28 ఎన్నిక తారీఖు.

625 స్థానములకు 1800 మంది పోటీలు చేస్తున్నారు. ఈ పోటీలుచేసే వారిలో స్వతంత్రులు సర్వత్రా వున్నప్పటి అక్కడా వున్నారు కొందరు. పార్టీల గొడవలో దిగినవి ముఖ్యమైనవి మూడు: కన్సర్వేటివ్, లేబర్, లిబరల్.

(మన దేశంలోకూడా అందరూ సోషలిజం మాట్లాడే బడులు, కుర్రంగా కొందరు దీనిని విరోధించి ప్రజల ఎదుటకువచ్చి చెప్తేనే, ప్రజల అభిప్రాయములు ఎట్లున్నవో తెలుస్తుంది. ఎందరు ఏపద్ధతిని కోర్తున్నారో తెలుస్తుంది. సోషలిజం వద్దనని చెప్పడంలో తప్పులేదు- అనమ్మకవుండేదానికి.)

సోషలిజం దేశాన్ని, సామ్రాజ్యాన్ని సర్వనాశనంచేసింది. ఇంకాచేయబోతోంది అని కన్సర్వేటివులవాదం.

1945 లో తాము ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను అక్షరాలాఅమలుజరిపి, దేశాన్ని సోషలిస్టు మార్గాన నడిపించి, ప్రజలనుకాపాడినామని లేబర్ పార్టీవారివాదం. మాఅభిప్రాయంలో, ఈవాదం పూర్తిగానమ్మతగినది.

తిరిగి లేబర్ పార్టీ గెలుస్తుందనిచాలామంది అభిప్రాయం. అందరికీ పనికల్పించడం అనగా నిరుద్యోగం అనేమాట లేకుండాచేయడం లేబర్ పార్టీ సంకల్పం. ఇందుకై రెండవ పంచవర్ష ప్రణాళిక తయారైనది. (మొదటిప్రణాళిక 1945 - 50 గత ఎలెక్షన్ అనంతరం ఇప్పటివరకు) "స్టీల్ ఐరన్ పరిశ్రమ, సిమెంట్ పరిశ్రమ, నీటిసప్లయి, రసాయనిక (కెమికల్) పరిశ్రమలలోనికొన్ని జాతీయం కాగలవు. ఆహారం (మాంసం) టోకువిక్రయం, గొడుగోలు, స్టోరేజి చేయుగా ప్రభుత్వంచేస్తుంది. మంచిఆహారధాన్యాలుపండించే భూమి సేద్యమును ప్రభుత్వమే చేయుగా చేయిస్తుంది.

"బీమాకంపెనీలను పాలసీ హోల్డర్లకుమరింత ఎక్కువగా దగ్గరగావుండేలాగున, వారికంట్రోలులోవుంచి, రెగ్యులేట్ చేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది."

బ్రిటనుకు సంబంధించినంతవరకూ లేబర్ పార్టీ ఎన్నిక ప్రణాళికలోవున్న అంశములు పైన చెప్పబడినవి.

★

ప్రటంయుద్ధంలో ఉపయోగించే నిమిత్తం అమితవేగంగా వెళ్లే విమానయానం వినయమై సోవియట్ రష్యాక్రొత్తపరిశోధనలుచేసి, కొన్ని

—తరువ 10 పేజీలో,


# Jaya Coffee Works

*Greet the Inauguration*
*of the* ***REPUBLIC***
***on January 26th***
***by offer of***

★

SPECIAL REDUCTION

*to our Customers & Dealers*
*on their famous Product*


JAYA COFFEE

*for a period of one Month*

★

**We look forward to a bright and prosperous future for the nation.**

★



*Jaya Coffee Works*

TRUNK ROAD - NELLORE

జమీన్ రైతు

విరోధి మాఘ శుద్ధ అష్టమి
26 — 1 — 1950 :: గురువారం

# రిపబ్లిక్!

—///—

ఈ ప్రజాస్వామ్య యుగంలో, ఒకదేశం సర్వాధికార సమన్విత ప్రజాస్వామ్యంగా ప్రకటించుకొనేటంత పండుగరోజు మరొకటుండబోదు.

ఈనాటితో దాదాపు ఒకటిన్నర శతాబ్దపు బ్రిటిష్ నిర్బంధపు నిరంకుశ ఆధిపత్యం నామకః కూడా మనపై లేకుండాపోతుంది.

ఈ రోజుకు సరిగా ఇరవై సంవత్సరాలనాడు— 1929 డిసెంబరు 31 తేది రాత్రి 12 గంటలకు— సంపూర్ణ స్వాతంత్ర్యమే మా ఆశయమని, నలభైకోట్ల భారతీయుల ఏకైక ప్రతినిధి సంస్థగా భారత జాతీయ కాంగ్రెస్ సుస్పష్టంగా లాహోర్లో ప్రకటించింది.

ఆక్షణంనుండి, ఈక్షణంవరకు భారతీయుల పదేలనిదీక్ష, పట్టుదల ఫలితంగా, యీనాడు యీ అపూర్వ, ఆనందదాయక సన్నివేశాన్ని చవిచూడగలుగుచున్నాము.

ఈ యిరవైసంవత్సరములుగ, ప్రతిజనవరి 26 తేది మనంస్వాతంత్ర్యదినోత్సవంగా పరిగణిస్తూ జరిగినపోరాటాన్ని సమీక్షచేసుకొని, పొందినఫలితాన్ని లెక్కించుకొని, భావిలో అనుసరించవలసిన విధానానికి మార్గాన్ని, ప్రోత్సాహాన్ని, శక్తిని ప్రమాణపూర్వకంగా ఆనాడుపొందుతూ, యీనాటికిఆఆశయాన్ని సంపూర్ణముగా నెరవేర్చుకోనగల్గితిమి.

ఈ శుభదినాన్ని కండ్లారా గాంచగలుగుటకు పరిశ్రమించిన దేశసేవకులెందరో, ఆపోరాట మహాగ్నిగుండంలో ఆహుతైపోయారు. వారందరిని, యీపంతోషసమయంలో మనం స్మరించవలసివుంటుంది.

ముఖ్యంగా యీజాతీయ మహోద్యమానికి నాయకత్వంవహించిన మహాత్ముడు తీరని దుఃఖంలో, హృదయావేదనతో, అధికారాన్ని స్వదేశీయులు స్వీకరించడం చూడ లేకపోయాడు గాని - ప్రశాంత వాతావరణంలో అవతరిస్తున్న యీరిపబ్లిక్ దినోత్సవరోజు మన ఆనందంలో పాలు పంచుకొనలేక పోయ్యాననే బాధ ప్రతిఒక్కరిని బాధిస్తున్నది.

అయిన ఎట్లనో, దేశనాయకులు నెహ్రూ, పటేల్ ప్రభృతుల అకుంఠిత సేవా కారణంగా, దేశం కొంత స్థిమితదశలోపడింది. ఇక మెల మెల్లగా ప్రజల ఆర్థికస్థితి బాగుపరచుటకు మన ప్రభుత్వాలు పూనుకోవలసి వుంటుంది. దీనికి దేశంలో అరాజకస్థితి లేకుండడం చాలా అవసరం. ఇప్పటివరకు మన ప్రభుత్వముల, నాయకుల శక్తియుక్తులంతా యీ అరాజకస్థితిని ఎదుర్కొనుటకు కేంద్రీకరింపబడినవి, అందువలన అందరు ఆశించినట్లు ప్రభుత్వం అవసరమార్పులు తీసుకరాలేకపోయింది. ఇకనైనా మన నాయకులందు సంపూర్ణ విశ్వాసముంచి, అన్నివర్గములవారు ప్రభుత్వ ప్రయత్నాలకు దోహదమొసగి, దేశాభివృద్ధికి తోడ్పడవలసి వుంటుంది.

ఈ పవిత్రసమయంలో స్వతంత్ర పౌరుడు నిర్వహించవలసిన పరమ బాధ్యత మరొకటున్నది. ప్రతిఒక్క భారతీయుడూ "భారత పౌరులందరికీ సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, న్యాయాన్ని; భావమునకు, భావప్రకటనకు, మతానికి, విశ్వాసానికి, దైవారాధనకు, స్వాతంత్ర్యాన్ని; ప్రతిపత్తిలో, జీవితావకాశాలలో సమానత్వాన్ని; వ్యక్తిగౌరవ రక్షణకు జాతీయ సమైక్యతకు దోహదకరంగా సౌభ్రాతృత్వ పరిపోషణను సాధించవలెన"ని 1949నవంబరు 26తేదీ చేసిన పవిత్ర ప్రతిజ్ఞను జీవితంలో ప్రాణమున్నంతవరకు నిలబెట్టుకోడం ప్రతి ఒక్కరి విద్యుక్తధర్మం గా భావించాలెను.

మనపట్ల యింతకాలము సుహృద్భావం ప్రకటిస్తున్న దేశాలకు, ప్రబలకు మన కృతజ్ఞతను తెల్పుతూ, ఈరిపబ్లిక్ అవతరణ, దేశం అష్టైశ్వర్యాలతో తులతూగుటకు దోహదమిచ్చుగాకయని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

—

# 100 రూ. దొంగనోట్ల సృష్టికి గూడూరే ప్రధాన స్థానమా?

## 1,72,600 పట్టుబడుట - బయట జిల్లాలో 6 మంది గూడూరులో ఇద్దరు అరెస్టు

(మా ప్రత్యేక ప్రతినిధి)

గత నవంబరు 25 తేది నెల్లూరు పోలీసు సూపరింటెండెంటుచే గూడూరులోని వెల్లికూరు వెంకటకృష్ణారెడ్డి యిల్లు సోదాచేయబడి యుండినది. అదివిచారించగా కొన్నినోట్లు నెల్లూరులో ఎవరో మార్చుటకురాగా అవి బయటబడ్డవని ఆ సంబంధంలో పోలీసుకు వార్తచేరి సోదా చేసిందని తెలుస్తున్నది. ఆ సోదాలో యేమీ దొరకలేదు.

ఈవారంలో యీరోడు, మద్రాసు, కోయంబత్తూరు, మధుర మున్నగుచోట్ల ఒక్కసారిగా 23 రాత్రి సోదాలు జరగడం - మద్రాసులో, యీరోడ్‌లో షుమారు 1,72,600 మొత్తంగల 100 రూ. దొంగనోట్లు దొరకడం యితర పత్రికలలో చదివే వుంటారు.

ఆసందర్భంలో గూడూరులోని హైస్కూలు వ్యాపారస్థుడు కాకాణి రమణారెడ్డిని (కోవూరు) అరెస్టుచేసి వారియిల్లు సోదాచేసారు. తర్వాత దువ్వూరు జయరాంరెడ్డి, మారంరెడ్డి రమణారెడ్డి, వెల్లికూరు వెంకటకృష్ణారెడ్డి యీ 3 యిండ్లుగూడ సోదాచేయబడినవి. ఈ 3 యిండ్లలో యేమీ దొరకలేదు. కాకాని రమణారెడ్డి యింట్లో మాత్రం దీనికి సంబంధంచిన ఉత్తర ప్రత్యుత్తరాలు కొన్నిన్ని బ్లేడులమీద నోట్లు ముద్రించుటకుఅవసరమైన యింకిరోలరుదొరికింది. గూడూరు చెర్లో కట్టబడిన రైల్వేవారి బావిలోనున్ను, గూడూరు తూర్పువీధి కల్వర్టులోని మరొక బావిలోనున్ను, 100 రూ. నోట్లు ముద్రించే రెండు దిమ్మెలు (బ్లాకులు) దొరికినవి. కాకాణి రమణారెడ్డిగారివల్లనే చాలావివరాలు బయట పడ్డట్టు తెలుస్తున్నది.

ఈసందర్భంలో గూడూరులోని వెల్లికూరు వెంకటకృష్ణారెడ్డిగారినిగూడ 24తేదిన అరెస్టుచేశారు. వీరిద్దరితోపాటు కారులో మారంరెడ్డి రమణారెడ్డిగారినిగూడ 25 తేది ఉదయం సెంట్రల్ సి.ఐ.డి. వారు మద్రాసుకుతీసికొనిపోయి వారివద్ద వాఙ్మూలము తీసికొని వారిని వెనుకకు పంపివేసిరి. మిగతయిద్దరిని యెగ్మూరు పోలీసుస్టేషనులో వుంచియున్నట్లు తెలుస్తున్నది.

### పూర్వకథ

కాకాణి రమణారెడ్డిగారు మద్రాసులో కమ్యూనిస్టుల విధ్వంసక కార్యక్రమంలో వున్నపుడే యిందులో ఒక ముఖ్య పాత్రయగు నటరాజన్ స్నేహం యేర్పడ్డట్లు, ఆ దినమెుదలు యీ కృషి సాగుతున్నట్లు, దీని ఫలితమే నేటి పరిణామానికి కారణమైనట్లు తెలుస్తున్నది.

నోట్లు ప్రింటు చేయడానికి అవసరమైన బ్లేడులు గూడూరుకుతెచ్చి గూడూరులో ముద్రించి పని అయినతర్వాత మధురకు పంపియుంటారని, రోలరు, బ్లాకులు యిక్కడ దొరకడమునుబట్టి గూడూరులోనే ప్రింటు అయి వుండవచ్చునని వూహాగావున్నది. షుమారు సిక్స్ లక్షదాక నోట్లు ప్రింటుఅయి పంచుకొని మొత్తంరాష్ట్రంఅంతట చలామణికి ప్రయత్నించడములో యిది బయటపడ్డట్టువినికిడి. నటరాజను, కాకాణి రమణారెడ్డిగారలు యిందులో ప్రముఖులుగా తెలుస్తున్నది.

ఈ నోట్ల చలామణి సందర్భంలో నెల్లూరు జిల్లాలో కొందరి వ్యక్తులవద్దకు యీ నోట్లు వచ్చినపుడు యిదిచెల్లలేదని వాపసు యిచ్చారనిగూడ ఒక రూమరువున్నది. యింకా యేమినడచిందో యెందరు వ్యక్తులకు యిది సంబంధించి వున్నదో అదంతా పోలీసు దర్యాప్తు పూర్తిఅయిన గాని స్పష్టంగా తెలయదు.

ఈసోదాలు వచ్చినతర్వాత మంచివాళ్లు తమ దగ్గరవుండే 100 రూపాయలనోట్లు సరైనవి కావా అనే భయ బ్రాంతితో చూచుకొనుచున్నారు. గూడూరులో 100 రూ. నోటు కనబడితే యమదర్శనంగావున్నది.

—

9.వ తేది కోరకు
చిత్తుకాగితాల క్రింద అమ్మితే 800 రూపాయలు కిమ్మత్తట.
క్వాలిఫయిడు పద్యశ్వపారాలుకూడా డిటో.

## రంగాగారి రిపబ్లిక్ సందేశం

★

భారతదేశము 'రిపబ్లిక్' గా అవతరించు చున్న యీ శుభసమయమున, రైతుకూలీ ప్రజారాజ్యమును సంపాదించుకొని, సహకార ఆర్థిక సంస్థల సాంఘిక వ్యవస్థ స్థిరపరచుకొని, శ్రామిక ప్రజలందరి రక్షణ అభివృద్ధి సాధించవలెనని 'జమీన్ రైతు' పూనుకొనుటలుచితము. స్వరాజ్య సంపాదనకై యెంతయో కృషిచేసినది 'జమీన్ రైతు'. స్వాతంత్ర్య సంపాదన తోబాటు, ఆర్థిక మోక్షము రైతాంగమునకు కల్గించుటకై ఆంధ్రదేశమున బలవత్తరమైన ఆందోళన చేయుచుండిన సందర్భంలో పేరెన్నిక గన్నది "జమీన్ రైతు". దీనులగు జమీన్ రైతుల రక్షణార్థమై నేను, రామానాయుడు శర్మ, నెల్లూరుపాటి ప్రభృతులం క్రిందట యిరవై సంవత్సరాలనుండి చేస్తున్న సేవా కార్యమును, బలిష్టపరుస్తూ, పెరుగుతున్న "జమీన్ రైతు" యీనాడు మద్రాసు రాష్ట్రమందు జమీన్‌దారీ పద్ధతిని రద్దుపడుచున్న యీ క్రొత్తయుగమందు ఆనందపడుటలో ఆశ్చర్యమేమిగలదు?

జమీందారీ పద్ధతి రద్దయిన పిమ్మట, రైతాంగాన్ని సహకారోద్యమము ద్వారా సంఘటితపరచి, రాజకీయబలం, చైతన్యం కల్గించి, చైతన్యము, విజ్ఞానము పెంపొందించి రైతుకూలీ ప్రజారాజ్యము సత్వరంగా సంపాదించుటకు "జమీన్ రైతు" కృషి చేసి, కృతార్థమగును గాక!

—రంగ.

నెల్లూరు క్రొత్తహోలులో " 3—2—50 నుండి

మెహబూబ్ ప్రొడక్షన్సువారి



★ అందాజ్

నర్గీస్ - దిలీప్‌కుమార్ _ రాజకపూర్
వి. హెచ్. దేశాయ్ - కక్కూ -
మ్యూజిక్ : నౌషాద్

26-1-50 నుండి " ఖనీజ్ "
మ్యూజిక్ : గులాంహైదర్
★ మునవర్ సుల్తానా - శ్యామ్

28, 29 తేదులలో మ్యాటినీలు : " అడవిఅపాయం "

ఏప్రెల్ 2 తేది
శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో
★ సుబ్బులక్ష్మి ★
పాటకచ్చేరి

# నెల్లూరు లేఖలు

— విమర్శకుడు —

### ఇందుపూరు వెంకటరెడ్డిగారిమృతి.

పొట్లపూడి వాస్తవ్యులు 20 లక్షల ఆసామి, ఇందుపూరు వెంకటరెడ్డిగారు 4 రోజులు కొద్ది జబ్బుతో బాధపడి అకస్మాత్తుగా 24 తేదిన నెల్లూరులో టంగుటూరు లక్ష్మయ్య యింట్లో మరణించిరి. శవమునకు పొట్లపూడిలో దహనసంస్కారణలు జరిపిరి.

రెడ్డిగారు యొక్కువ దానకర్ణులు కాకపోయినా సజ్జనుడు; యెవ్వరికి బుద్ధిపూర్వకముగా చెరుపు చేసి యెరుగడు.

కాని పూర్వం ఒక పతివాలయ నిర్మాణము, లక్షరూపాయలతో ఒకఆసుపత్రిని,మరోకలక్షలో హైస్కూలును, నిర్మింప సంకల్పించి కృషి చేస్తుండి హృద్రోగంతో అకస్మాత్తుగామరణించిరి.

ఇదివరకే వాకాటి వీరరాఘవరెడ్డి సత్రానికి 10 వేలు దానము చేసియుండిరి. శ్రీ కస్తూరి దేవి విద్యాలయమున ఒక గది నిర్మాణమునకు మూల్యమునియ్య వుద్దేశించియుండిరి. కావున అన్నీ జరిగివుంటే మంచి దాతే గదా!

వీరికి సంతానంలేదు. ఇరువురుభార్యలు భాగ్యవంతుల యింటిబిడ్డలు. వీలునామా వున్నదంటారు. ఇకను ఈకుటుంబ కార్యనిర్వాహణత్వాన్నినిర్వహించవలసిన టంగుటూరు కృష్ణారెడ్డిగారు, వెంకటరెడ్డిగారి చివరవాంఛితాన్ని నెరవేర్చి వెంకటరెడ్డిగారికి శాశ్వత పుణ్యలోకాన్ని ప్రసాదింతురుగాక.

వెంకటరెడ్డిగారి కుటుంబ, ఆప్త, బంధువర్గానికి మాసానుభూతి.

* * *

### రిపబ్లిక్ మహోత్సవం

నెల్లూరులో చక్కని ఏర్పాట్లు చేశారు. బ్రహ్మాండమైన వూరేగింపు, మధ్యాహ్నం పేదలకు వస్త్రదానం, సా॥ పోలీసు విన్యాసం, 27 తేది మధ్యాహ్నం రాజాగారికాలేజి మైదానములో పేదలకు అన్నదానం యిత్యాది ప్రయోజన కార్యక్రమము కూడ యిందుమిళితమై యున్నది.

26 తేది ఉదయం 7—30 గంటలకు టవునులో ప్రథమ కార్యక్రమంగా శ్రీ కస్తూరి దేవి విద్యాలయములో కలెక్టర్ మలయప్పన్ గారిచే పతాకోత్సవం జరుపబడెను. మలయప్పన్ గారు రిపబ్లిక్ దిన ప్రాధాన్యాన్ని గూర్చి, స్త్రీల అవసర సేవాధర్మాన్ని గూర్చి ముచ్చటించిరి. తిక్కవరపు రామిరెడ్డిగారు స్వాతంత్ర్య స్వరూపాన్ని గూర్చిమాట్లాడిరి. 27 తేదిసాయంత్రం గుఱ్ఱం సుబ్బరామయ్యగారి ఆధ్వర్యాన ముఖ్య కార్యక్రమముకలదు.

30 వ తేదిన గాంధిగారి నిర్యాణ దినస్మృతి కార్యక్రమముకూడ కలదు.

* * *

### జిల్లాబోర్డుమీటింగ్

31 తేది మధ్యాహ్నం జరుగుతుంది.

* * *

### రేబాల పట్టయ్యగారి కర్మక్రతువులు.

స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డిగారి కర్మక్రతువులు 22, 23, తేదులలో జరిగినవి. 24 తేదిరెండువేల పేదలకు అన్నప్రదానంజరిగినది.

సాధ్వీమతల్లియగు సులోచనమ్మగారు రెడ్డిగారి ధర్మ కార్య నిర్వహణకు త్వరలో ట్రస్టుబోర్డును చేసి కార్యశాన్ని సల్పించడం బాగుంటుందేమో?

* * *

### కోతులబాధ

టవునులో యూకాధ వర్ణనాతీతం. సందులో పూరిగాయలు, పండ్లు దినుసులు పండించే జాతకం పౌరులకు లేకేలేదు. అదిగాక యిండ్లల్లో దూరి ఆహారపదార్థాలుగూడ కొల్లగొట్టుకొని పోతున్నవి. నారాయణరావుగారిచ్చే చక్కెర కోటాలో సగమైనా కోతులు హరిస్తున్నవి. ఈ విధంగా ఆహారపదార్థాల నిర్మూలం జేస్తుంటే, అధికారులు కండ్లుమూసుకొని అధికాహారోత్పత్తి సాగించండి అంటారు గుడ్డితనంగా. యింతమొత్తుకొన్నా మున్సిపాలిటీ వినిపించుకోదు.

తూర్పుపంజాబ్ ప్రభుత్వం అధికాహారోత్పత్తి ప్రణాళికక్రింద కోతులబాధ నివారణచేస్తున్నారు. ఒకకోతిని పట్టియిచ్చినా చంపినా కోతి 1 కి రు 2 లు యిస్తారు.

ఇక్కడ ఎవ్వరూ శ్రద్ధపుచ్చుకోకపోవడం విచారకరం. మున్సిపల్ కమీషనరు, జిల్లాకలెక్టరు యీవిషయమై శ్రద్ధవహింతురుగాక.

## అవీ - ఇవీ

రోడ్డు ట్రాఫిక్ బోర్డ సభ్యులుగా దేగా రామిరెడ్డిగారిని నియమించారు.

* * *

వైయ్యాకరణ సార్వభౌములగు మన మానుమ శాస్త్రిగారికి ఫిబ్రవరి 4,5 తేదులందు గుంటూరులో సన్మానం జరుగుతుందట.

ఇంతమాత్రం గౌరవించు శాధ్యత మనకలేదా ? "కనపెరటిచెట్టు మందు" గదా!

—

## వాకాడు హరిజన హాస్టలు వార్షికోత్సవం

—o—

12 వ వార్షికోత్సవం 22 తేది కలెక్టరు మలయప్పన్ గారి ఆధ్వర్యాన జరిగింది. చాలామంది పెద్దలు వచ్చారు. 7 గురు జిల్లాబోర్డు సభ్యులు గూడా ఆసీనులైరి.

కలెక్టరు మాట్లాడుతూ దీని అభ్యున్నతిని గూర్చి, అవసరాన్ని గూర్చి పరుల సహాయాన్ని గూర్చి మాట్లాడిరి. వీరాస్వామి, కాయప్ప, వక్ష్లా రంగనాయకమ్మ, కోభాకరుక్మిణమ్మ, చిన్నయ్య, రామానాయుడుగారలు మాట్లాడిరి. సెక్రిటరి యస్. బాలకృష్ణారెడ్డిగారు తమ హాస్టలు పుట్టుపూర్వోత్తరాల వినిపించిరి. ఈ హాస్టల్లో 200 మంది వరకు హరిజన బాలబాలికలు కలరు. వీరిలో కొంతమంది దిక్కులేని బిడ్డలుగూడ వున్నారు. వీరిని సేకరించిన విధానం చెపుతుంటే హృదయవిదారకంగావున్నది. కలెక్టరుగారు యిట్టి కార్యములకు యెల్లరు సహాయపడవలెనని చెప్పుట సమంజసముగానున్నది. బాలకృష్ణారెడ్డిగారు 12 సం.లుగా దీనిని దక్షతగా నిర్వహిస్తున్నారంటే ప్రశంసింపదగిన విషయం. ఇంతమంది పిల్లలున్న హాస్టలు అరుదు. భగవంతుడు యిట్టి సంస్థలకు చేయూత నిచ్చుగాక. —మా ప్ర. విలేఖరి.

—

## విజయవాడ విశేషాలు

# విజయవాడ మునిసిపల్ వ్యవహారాలు ఢిల్లీ ప్రయాణాల పర్యవసానం

విజయవాడ మ్యునిసిపల్ వ్యవహారాలు రోజురోజుకు అధ్వాన్నమవుతున్నాయి. మ్యునిసిపల్ వ్యవహారాలతో సంబంధమున్న వారూ, కొద్దో గొప్పో తెలిసినవారూ మ్యునిసిపల్ కౌన్సిల్ రద్దు చేస్తారా అనే ప్రశ్నిస్తున్నారు.

కౌన్సిల్ తీర్మానాలగూర్చి ఛేర్మన్ పైచేయబడుతున్న నేరారోపణలు రెండుసార్లు విచారణ జరిగాయి. అప్పుడే, ప్రభుత్వం విజయవాడ మ్యునిసిపల్ కౌన్సిలుపై శిలకమ్మ వేసింది.

ఇందుకు కారణం మ్యునిసిపల్ కౌన్సిలు, మంత్రివర్గంలో, వున్న కాంగ్రెసువాదులు ఒక ముఠాకు చెందినవారుకారనే తెలుస్తోంది.

కాకపోతే మంత్రులపైనే ఆరోపణలు చేస్తే నేటివరకూ దిక్కూ, దివాణములేకపోయనే, ఒక కౌన్సిలుపై, ఛేర్మనుపై నిరాధారమయిన ఆరోపణలు ఏవ్యక్తోచేస్తే ప్రభుత్వం ఎందుకని విచారణలు సాగించడానికి తొందరపడుతున్నదనే ప్రశ్నకు సమాధానంరావద్దా?

ప్రభుత్వంతరపు వ్యక్తిగా కౌన్సిలుకు కూడాయీ ముఠా రాజకీయాలకు బోహాదం కల్పిస్తున్నాడట.

ఇకపోతే అందుకే లోకల్ బోర్డు ఇన్స్పెక్టరు ప్రభాకరరావుగారు ఈ వారంలో ఇక్కడకు వచ్చినప్పుడు కొందరు కౌన్సిలర్లు కమీషనరు చేస్తున్న అధికార దుర్వినియోగ చర్యలనుగూర్చి, కౌన్సిలు కార్యక్రమాలనుగూర్చి చర్చించారు.

పట్టణ కాంగ్రెసు తరఫున ఇంకొరాయబారం కమీషనరును బదిలీచేయాలని కోరింది.

ఒకమాట. ఈ కమీషనరు పోతే ఇంకొకరు ఎలాగు తప్పదు. కొత్తగా వచ్చేవారుపోతే గొర్రెలు తినేవాడు వస్తాడు. అవిధంగా అవుతుందేమో? అందుకే అసలు కౌన్సిలుకుగల అధికారాలు హెచ్చుచేయాలని, కమీషనర్ల అధికారాలు పరిమితం చేయాలని ఛేర్మన్ల బెంబరు కోరలేదా?

అయితే ఇంతలోగానే విజయవాడ మ్యునిసిపల్ కౌన్సిలుకు పుణ్యకాలం సమీపిస్తుందా?

కాని ఛేర్మన్ చలపతిరావుగారు ప్రకాశంగారివంటి వ్యక్తి. సమస్య తుదిచూడందేగానివదిలే వ్యక్తి కాదు. ప్రభుత్వం ఏనాడో చేయాల్సిన యీ పని నేటివరకు చేయలేక పోవడానికి కారణం, ఆయన చేస్తున్న కార్యక్రమాలను చాలా సబబుగా సమర్థించుకోవడమే నంటున్నారు. నిజమయితే ఆశ్చర్యపడవల్సినదిలేదు.

* * *

ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర నాయకులు ఒకరికొకరుగా నిశ్శబ్దంగా తిరిగి వస్తున్నారు. దీనంతటికీ కారణం ఇరుపక్షాలవారికి తమతమగల కష్ట నిష్ఠురాలు చెప్పకోడానికి అవకాశం యిచ్చి కబోదసవదమేనని రూఢిగా తెలుస్తోంది.

అసలు "రాయబారం" అనేది తల్పెట్టినప్పటికే విఘాతాలు వచ్చాయి. రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలలో డాక్టరు పట్టాభి, శరాగార్ల జోక్యం చేసుకుంటారనే సంగతి బయట పడేటప్పటికి పోటీరాయబారంకూడా ఎదురయింది. ప్రకాశంగారు నాయకత్వం వహిస్తారనుకుంటే ఆయన వల్లగా నేను నాయకత్వం వహించబోవడము లేదని జారాడు. నిజానికి ఢిల్లీలోనే వున్నా, రాయబారంలోనే వెళ్లిన నాగేశ్వరరావుగారు ఇవాళ "అక్కడాకు తెల్సినంతవరకు అలాటిదేమీ జరగలేదే" అన్నారు.

ఇంక రెండోవైపున గుంటూరుజిల్లావారి ఆరోపణ అన్నాశాసనసభ్యత్వం హెచ్చుగా చేర్పించడం కోసం లేదీలలో మార్పులుచేస్తున్నారంటే అఖిల భారత కాంగ్రెసు పూర్తిగా నిబంధనలనే మార్చేసింది.

కత్తిపోటు, కలంపోటు అనే విషయంపై స్కూలులో వాగ్వాదాలు ఏర్పాటుచేస్తారు. కాంగ్రెసు కార్యవర్గం కలంపోటే మేటిఅని ఒక తీర్మానంతో కష్టపడిచేర్పించిన అన్నాశాసనసభ్యత్వం ఆనోదాను ఒక్కసారిగా మార్చేసింది. దాంతో గొ త్తబంధనాలకునల్లగల్పిన ప్రమాదాలు కొంతవరకుతగ్గాయి.

కాగా గుంటూరుజిల్లావారి ఆరోపణలు ఈ విధంగా అనవసరమయినవి అయాయి.

పోతే పశ్చిమగోదావరి మరీ రాష్ట్రసమస్య మాత్రమే అయింది. కృష్ణాజిల్లా ప్రతినిధికి తోడి పెళ్ళికొడుకు హోదామాత్రమేకదా?

ఇంతదూరం పోయాంకదా అని డాక్టరు పట్టాభి సర్దారుపటేల్ గార్లను వ్యక్తిగతంగా కల్సుకొని, తమ తమ విషయాలను మొరపెట్టుకున్నారు.


తిరుపతి క్షౌరంతో, కూన్యహస్తాలతో తిరిగి తిరిగి వచ్చారు పెద్దలు.

* * *

ఈ సందర్భంలో 'క్యాలిఫయిడ్' 'ఎఫెక్టివ్' సభ్యత్వాల విషయంలో కొన్ని విశేషాలు చెప్తాను.

రద్దు అయిన ఫారముల సంఖ్య 9 లక్షల ఎఫెక్టివ్ ఫారాలు. మొత్తం ఫారములన్నీ ఒకదానిపైన ఒకటిగా పెడితే 175 గజాలు ఎత్తు అవుతుందట. పరుస్తే 7½ యకరాలు వైశాల్యం గల స్థలం ఆక్రమిస్తుంది. తూనికకు 120 మణుగులట.

—తరువ 8.వ పేజీలో

భారతరిపబ్లిక్ అవతరణోత్సవసమయంలో
మా మిత్రులందరకు వందనములు.
* * * *

యస్. కె. వేలు & సన్సు
ట్రంకురోడ్డు ★ నెల్లూరు
వెస్టు అండ్ ఫేవర్ లూబా
ఆంగ్లోస్విస్ ఎక్సెల్సర్. కంపెనీల
రిజిష్టర్డు యేజంట్లు.
ఇచ్చట జేబిగడియారములు – అలారము గడియారములు – గోడ గడియారములును – రకరకముల కంటిఅద్దములును చెం త్ వస్తు సామగ్రీలున్ను సరసమైన ధరలకు విక్రయించబడును.
అన్నిరకముల గడియారములు గ్యారంటీగా రిపేరుల చేయబడును.


HIS MASTER'S VOICE

G. E. Radios

DRY BATTERY RADIO
U. S. A. MAKE
5 Valves 120 Hrs.
Nett Rs. 325
Ac. 5 Valves - Current
Nett Rs. 255

★

Authorised Dealers
FOR
NELLORE DISTRICT

H. M. V. RADIOS
Record & Phones
G. E. RADIOS
Rollex Watches
Madarina Watches
Colombia Records
& Phones
Oldham Batteries
Bharat Fans

★

SAINATHAN
& Co.,
TRUNK ROAD
NELLORE



## ఇండ్లస్థలాల అమ్మకం

నెల్లూరు స్టేషనుపేటలో రేబాల నగర్‌లో (ఉదయగిరివారితోటలో) మణి టాకీస్‌కు తూర్పున నా తోటలకు సుమారు 420 అంకణముల స్థలము (6 ప్లాట్లు) ఒకేసారిగాని, వేరువేరుగా గాని విక్రయించబడును.

ఎత్తుప్రదేశము మంచినీళ్ల బావి, పెద్ద వృక్షములు, మూడుప్రక్కల రోడ్లు మున్నగు వసతులు కలవు.

కలసినవారు నావద్ద పరిష్కరించుకో వచ్చును.

రేబాల సుబ్బరామరెడ్డి
P. O. మూలాపేట, నెల్లూరు
పరిభాషానిలయం



## ఆయిల్ ఇంజనులు

మావద్ద ఆయిల్ యింజనులు - పంపుసెట్లు - మాగాణిభూములకు - ఆకుతోటలకు నీరు తోడుటకు బాడుగకు కొరకును — మరియు ఆయిల్ యింజనులు - రైసుమిల్లులకు వుపయోగపడునవి, భూములకు నీరుతోడునవి విక్రయమునకు కొరకును.

జె. రామకిష్టయ్య అండ్ కంపెనీ,
గ్రాండ్ ట్రంకురోడ్డు - నెల్లూరు.



## ఆంధ్ర దంత వైద్యశాల

35, జొన్నలగడ్డవారివీధి.
నెల్లూరు.

★

దంత చికిత్సకు
పండ్లు కట్టుకొనుటకు

కె. మోహనరావును
కలసుకొనుడు.



## చ్యవనప్రాశము

క్షయ - ఉబ్బసము - శ్వాసకోశముల హృదయ దౌర్బల్యముపోగొట్టి బలము, పుష్టి, తేజస్సు దాతువును కలిగించును.

వెంకటేశ్వర ఆయుర్వేదనిలయం
చింతలూరు
బ్రాంచి: ట్రంకురోడ్డు - నెల్లూరు.



## నిరాశ జెందినవారికి సంతానసుఖం

బుహులఆజ్ఞచే సంతానంలేని స్త్రీలకు చికిత్స చేసిన సంతానం కలిగి బిడ్డలు ముద్దులాడువారు మా ప్రతిష్ఠలకు సాక్ష్యమివ్వవలెను. చికిత్స ఉచితం. వెయ్యి మైళ్లయినను పుష్పమునకు రచించినట్లు తెలిసిన లింగము చేయుబడును.

సుదర్శనచక్రి — శ్రీ పండిత బాలాజీదాస్,
బుచ్చిరెడ్డిపాలెం.


7 పేజీ తరువాయి,

సంగతులు కనిపెట్టిందని అమెరికనుల అనుమానం.

అంతేగాక సూపర్ హైడ్రోజన్ బాంబు అనే క్రొత్త అటంబాంబును తయారుచేసే పద్ధతిని రష్యా కనిపెట్టిందనికూడా అమెరికా విజ్ఞానులకు అనుమానం కలిగింది. సైంటిస్టు పీటర్ కపిట్జా పరిశ్రమ బట్టి, మరొక విజ్ఞాని లోగడ వ్రాసిన గ్రంధాన్ని బట్టి రష్యనులకు ఈ మర్మం తెలుసును అనడానికి ఆధారములు ధారాళంగా వున్నవని కొందరు చెబుతున్నారు.

అట్లయితే ఇక మీదట మరి కాపాడబాంబులన్ని టిని పారేసి, ఈ క్రొత్త బాంబును చేయవద్దా? అనే ప్రశ్న ఉదయించింది. తర్జనభర్జనలు జరుగుతున్నవి.

★

చైనాలో ఆధునికా పరిపాలన పొందవలసినచేసిన మరాంబంగ్ గంభీరంగా ప్రకటించిన వార్తలు దీనిలోనుంచి ప్రకటిస్తున్నారు. ఎవరిలో పోలికలు కలవు?

# హైదరాబాద్

## వృత్తాంతం

[మా ప్రత్యేక విలేఖరి]

సర్కార్-లేబర్-యజమానులు కలిసిన ప్రపంచ లేబర్ సంస్థశాఖ ఆసియాలో ఏర్పడింది. దీని దృష్టి వ్యవసాయంలో పనిచేసే వారిమీద కు ప్రాకింది. ఇది శుభం. అట్టడుగున పడినవారు వ్యవసాయకూలీ వానికి కడుపునిండా అన్నం, రైతుకు గిట్టింపు ధరలు ఇప్పించడం ప్రజాప్రభుత్వపు సామాన్య ధర్మం.

సమ్మెజరుగుతూనే వుంది. మధ్యవర్తులు మాట్లాడుతూ వున్నారు. పరిస్థితులు మధ్యలో అడ్డంరాకపోతే, పరిష్కారం త్వరలో జరుగుతుందని విమర్శకుల అభిప్రాయం. పరిష్కారం కాకపోతే మజదూర్ సంఘం సత్యాగ్రహం చేస్తుందని రూఢిగా తెలుస్తున్నది.

★

యం. యన్. రాయ్, కె. టి. షా గారల ఉపన్యాసాలు (గత వారంలో) వినేభాగ్యం ఈ పుర జనులకు కలిగింది. ప్రజలు నైతికంగా వృద్ధిచెందని వారు, ఎట్టి ఉన్నతాశయములు కలిగిన పక్షము లైనా దిగజారక మానవు గనుక, అందరం ప్రజల నైతిక ఔన్నత్యమును పెంపుచేయవలెనని రాయ్ అభిప్రాయం. పైనుంచి ఎవరో ఏమోచేసి, ఏదో ఒక మహాశక్తి లోకాన్ని కాపాడుతున్నాదనే విశ్వాసం, పైనుంచి సంస్కారము లేక విప్లవం జరగాలనే విశ్వాసం ఎంతత్వరగా వదులుకుంటే అంతమంచిదని ఆయన చెలియజేశారు. ఆ దారిన వెళ్లి ప్రపంచం చివరకు ఈ స్థితికి వచ్చింది గనక క్రొత్తమార్గాన్ని వెతకాలని ఆయన చెప్పినాడు. ఆ మార్గం నూత్న మానవతావాద సిద్ధాంతం, (New Humanism) అని రాయ్ ప్రకటించెను.

శ్రీ కె.టి. షా మాత్రులకు ఏమియెరగనివానివలె వుండెను. వేదికలో కూడా పద్యం ఎక్కడాలేదు.

కాని ఉపన్యాసంలో నిప్పులుగ్రక్కినారు. నేషనల్ ప్లానింగ్ కమిటీకి కార్యదర్శిగావుండి చివరకు తానుచేసిన కృషి అంతా బూడిదలో కలిసిందని ఆయనకు ఎంతోకొంత కోపం వున్నట్లు అంతా బయటపడింది. పరిశ్రమలను జాతీయం చేయనంతవరకూ ఏమిటి ఆశించినట్లున్న ఆయన విమర్శిస్తూ, ఇప్పుడుంటే ప్రభుత్వం ఒకరక్తపు సభ్యులని నమ్మకలసిందని చెప్పిపోయినారు.

వేదికమీదినించే రష్యా లాగా వుండవలసిన ఉపన్యాసంలో ఇంకొంచెమునుంచి విమర్శలు విప్లవంగా చెప్పడానికి వీలుండేది. అయినప్పటికీ, చెప్పవలసినది, వివరించవలసినవి చెప్పేసినారు.

---


కరెంటు లేదని కొరతలేదు

RESA
Dry Battery Radios

5 వాల్వులు
డ్రై బ్యాటరీ రేడియోలు



813 చిన్న బ్యాటరీతోసహా :
రు 215/- లు (Nett)
818 పెద్దబ్యాటరీతోసహా :
రు 230/- లు (Nett)

వీటికి ఒక్క సంవత్సరము గ్యారంటీ యివ్వబడును. (3 months only for valves.) ఇవి అన్నివిధముల గ్యారంటీగా పనిచేయగలవు.

ఒకసారి చూచిన మీకే బోధపడగలదు. త్వరపడి మీ ఆర్డరును బుక్ చేయుడు.

కృష్ణా అండు కంపెని
(Krishna & Co)
AGENTS G. E. C. RADIOS
ట్రంకురోడ్డు - నెల్లూరు



## మోడల్ లాడ్జి - మద్రాసు

బ్రాహ్మణ భోజనం - గదులు - వేడినీళ్లు - అన్ని సదుపాయాలతోను - ప్రత్యేక ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం. ఒకమారు దయచేయుండి.

విధేయులు,
అన్నెపు నరసింహులు శెట్టి,
185, గోవిందప్పనాయకన్‌వీధి - మద్రాసు.



భారతరిపబ్లిక్ అవతరణ సుభసమయమున
మా అభివందనములు

★ ★ ★ ★

మీరు అభిమానించే
## అపోలోబీడీ కంపెనీవారి విజ్ఞప్తి.

సహోదరులారా! క్రొత్తక్రొత్తగా బీడీలు బజారునందు రావచ్చును — పోవచ్చును. కాని అపోలోబీడీలు ఎల్లప్పుడున్నూ ప్రతి అంగడియందును వుండును. పొటి సువాసన — చల్లనిఘాటు ఎప్పుడున్నూ తప్పవు. కాబట్టి ఎప్పుడున్నూ అపోలోబీడీలనే ఉపయోగించుడు. మేలైన బీడీలనాదేవారుకూడా మా బీడీలను వాడుచున్నారు.

☞ మీ నమ్మకమునకు మా అపోలోబీడీలనున్నూ - యితర బీడీలనున్నూ ఒకసారి పోల్చి చూడండి - బీడీలను విరిచి పొగాకునకలిపి సువాసన గమనించండి!

— ఇట్లు —
— యస్. ఏ. ఆర్. & కో., - కలన్‌మహల్ - నెల్లూరు.



## స్వాతంత్ర్య శుభాకాంక్షలు

గ్రామసౌభాగ్యము స్వాతంత్ర్యబీజము కుటీర పరిశ్రమల పోషణ ప్రభుత్వ ప్రజల సహకార మావశ్యకము ఇందు నిమిత్తమై దీక్ష బూనెదరు.

వెంకటగిరి హాలు ట్రంకురోడ్డు - నెల్లూరు

# "మహోన్నతదేశానికి తగిన ఘనవిజయం"

( 6 పేజీకొనసాగింపు )

ంది ఆమోదింపబడ్డ తీర్మానాలకు అంకురించిన ఆశలను ఈరాజ్యాంగం నెరవేర్చుతుందని, నెర వేర్చాలని నాకోర్కె. అవే యిప్పుడు ప్రియాం కల (ఉపోద్ఘాతం)లో చెప్పబడ్డాయి. మనదేశాన్ని మహోన్నతంగా వెలుగొందజేస్తామనే ప్రమా ణాన్ని నిర్వహించేది ఈరాజ్యాంగం.

—శ్రీమతి హంసమెహతా

* * *

## "సంఘస్వరూపాన్ని మార్చగల క్రిములిందులోవున్నాయి"

"సంఘస్వరూపాన్ని మార్చివేయుటకు వలయు సూక్ష్మక్రిములు ఈ రాజ్యాంగ మందున్నాయని నా ఆత్మవిశ్వాసము. సంపూర్ణ స్వాతంత్ర్యంతో కూడిన ప్రజారాజ్యసంపద్దిపొందగలటం - అంటే ఏదో వోటుహక్కు కలిగి, శాసనం ఒకదాన్ని చేయుటమనే దానికోసంగాదు. ఎట్లజరిగేది అట్లనే జరుగుతాయి లెమ్మ నేవిధానాన్ని అవలంబించే ప్రజారాజ్యంకోసంగాదు, "ఎంతతక్కువగా అధికారాంచలాయించుతూ పరిపాలనసాధించగల రాజ్యమేఅంతఎక్కువ సామర్థ్యంకలిగి పరిపాలించే రాజ్యం" కాగలదనే సిద్ధాంతాన్ని, దేశంలో ఉత్సాహవంతమైన పౌరధర్మాన్ని ప్రోత్స హించువిధానాన్ని అనుసరించునట్టి ప్రజారాజ్య సంపద్దిని పొందగల్గటం మనమీదనే ఆధారపడు తుంది.

—శ్రీమతి పూర్ణిమా బెనర్జి.

* * *

## "మహోన్నతదేశానికి తగినఘనవిజయం"

మనరాజ్యాంగాన్ని నిర్మించేటందుకు మహా త్ముని చే బోధించబడ్డ ధర్మసూత్రాలనుపయోగించు కొన్నాం. మహాత్ముడు 1921 సం॥లో యాత్రలు చేసినప్పుడు ప్రతిగ్రామంలోను మూడువాక్యాలే తెలుసుండేవారని మీకు జ్ఞాపకం వుండవచ్చు. ఖద్దర్, అస్పృశ్యత, హిందూ - ముస్లిం ఐక్యత. గ్రామపరిశ్రమలలోకంతా మొట్టమొదటగా ఖద్ద రును నిర్ణయించాం. దేశాభివృద్ధి కార్యక్రమంలో కుటీరపరిశ్రమలకు ప్రాముఖ్యాన్ని కలిగించాం. చట్టబద్ధంగా అస్పృశ్యతను నిర్మూలించాం. సంయుక్తనియోజకవర్గాలద్వారా హిందూ ముస్లిం ఐక్యతను పాటించాం. మద్యనిషేధాన్ని రాష్ట్రాల నిర్ణయాలకువదలిపెట్టాము. మద్యనిషేధం ఒక మహోన్నత సంస్కరణ - ఆర్థిక సమత్వాన్ని విచారిస్తే, నష్టదాయకంగా కన్పించవచ్చుగాని నైతికసమత్వాన్ని ఆలోచిస్తే దేశానికి భవిష్య ద్వత్సరాలలో బ్రహ్మాండంగా మేలు చేయగల మహానిధిఅయితీరుతుంది.

"బ్రిటీషువారు దేశాన్ని విడిచి వెళ్ళినప్పుడు 3½ కోట్లున్న వోటర్లసంఖ్యను 17 కోట్లకు పెంచాం. మరుసటిసంవత్సరమే ఇంతమందివోటర్లు బాలటాను అలంకరించబోతున్నారు.

"ఒకరిపైఆధారపడి బ్రతుకుతుండినదేశాన్ని కోప రేటివ్ కామన్వెల్తుగా మార్చివేశాం. మనకష్టానికి తగినదీ, మనమహోన్నత దేశానికి తగినదీ, అంతా మూడు సంవత్సరాల కాలంలోనే నిర్ణయించ బడ్డదీ, అయినఈరాజ్యాంగము ఒకఘన విజయం కాదనిఎవరుచెప్పగలరు?

—డాక్టర్ పట్టాభి సీతారామయ్య

* * *

## చాలినంత అవకాశాన్ని కలిగిస్తుంది

"మనమంతా, మన ఆశయాదర్శాలకు బద్ధులమై యుంటేయుంటేల, రాజ్యాంగంలో ఏలాంటి విపరీతమార్పులు కలిగించనవసరంలేకుండానే, నిదా

—మిగత 13 వ పేజీలో

## నిజమైన రిపబ్లిక్

[ 5 పేజీకొనసా ]

లతో కూడగట్టుకున్న సైన్యం లక్ష్యపాన్ని ఆంధ్రరాష్ట్రంకోసం ఎందుకు వినియోగించ కూడదు?

### ఆంధ్రనాయకుల అజాగ్రత్త

ఇదుగోనంటే ఇదుగోనంటూ కళావారు ఢిల్లీకి వస్తూపోతూ అటు గంజాంనుండి ఇటు మదరాసు వరకు ప్రతిస్టేషన్లో వినిపించారు. పట్టాభిగారు పదేపదే చెబుతూవచ్చారు. ఆచార్య రంగాగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సర్వసభ్య సమావేశాలం జరిపి ఏకగ్రీవంగా తీర్మానాలు చేయించారు. రాజులనేమవారినంతా బాగా ఒప్పించగలిగారు. శాసన సభ్యులనంతా అంగీకరింపజేయగలిగారు. ప్రకాశంగారు కొన్ని వినయాల్లో వ్యతిరేకించినా సిద్ధపడ్డారు.

ఇంతాచేయగల్గినవారు ఆంధ్రప్రజానీకంయొక్క బలాన్ని కూడగట్టి వెనుక వుంచుకోగల్గినవారు, పైగా కాంగ్రెస్ అధిష్టానవర్గాలలో మూడు స్థానాలను, రెండు కీలకస్థానాలను ఆక్రమించు కొనియున్నవారు, ఆంధ్రరాష్ట్రంయొక్క ఆవశ్య కతను ఎందుకు ఒప్పించలేకపోయారని ప్రజానీకం ప్రశ్నించడంలో విచిత్రంలేదుగదా? దీనికి వీరేమి సమాధానం చెబుతారు?

ఏదిలావున్నా భాషా ప్రాతిపదికలమీద రాష్ట్రాలుయేర్పడి సమస్తరంగాలలో సర్వ ప్రజా నీకము స్వాతంత్ర్యం పొందగలిగినదే నిజమైన రిపబ్లిక్. ఈనాటిసంతోషం అందుకు సోపా నాలు నిర్మాణమాత్రం సంతృప్తిపడవచ్చు.

## రాజేంద్రప్రసాద్

( 12 పేజీకొనసా )

లను, పాలసీలను అనుసరించుచున్నామన్న తృప్తి మనకుంచే వుండవచ్చుగాని, ప్రజానీకంయొక్క ఆదరణను, ప్రేమను కొట్టుకొనుచున్నమనుట నిర్వివాదము. కాంగ్రెస్ వటవృక్షము విశ్రాంతి నిచ్చుటకుమారుగా వుష్కరమునే కలిగించు చున్నది. చీమలుపెట్టిన కాంగ్రెస్ పుట్టలలో పాములు దూరబడుచుండుట ప్రతి గ్రామ, పట్టణ, రాష్ట్ర కాంగ్రెస్‌సంస్థలలో జరుగుచున్న దైనందినచర్య. నీడనిచ్చుచుండిన కాంగ్రెస్ ఛత్రము చిల్లులుపడి, సూర్యకిరణములనే మనపైకి కేంద్రీకరించుచున్నది. ఇవ్వనిచందా యిచ్చినట్లు, చేరనిసభ్యులు చేరినట్లు, జరుగని కార్యక్రమమును జరిపించినట్లు అబద్ధపు సర్టిఫికేట్లతో ఏర్పడుచున్న కాంగ్రెస్ సభ్యత్వంపైన మనం కట్టుచున్న కాంగ్రెస్ మేడలు ఎంతభద్రముగా వుండగలవో విచారించుకొనవలసిన సమయమువచ్చినది. ప్రతి రాష్ట్రములోను అధికార, అనధికార కాంగ్రెస్ వాదులమధ్య చెలరేగుచున్న వైషమ్యములు కాంగ్రెస్ ప్రభుత్వములకు చేయూతనివ్వలేవు. కాంగ్రెస్ పేరు వినగింపుకు, యూసడింపుకు గురి యైనంతకాలము మనకు భద్రతలేదు. మంత్రులు, మహామంత్రులు సాయుధవాహనులై పోలీసుల సహాయంలేక ప్రజలలోకిపోవుటకు జంకుచుండు చున్నంతకాలము మనకు దిక్కులేదు. ఇండియా ప్రభుత్వము కిరియప్ప సేనమ్ము కొని, పటా లముల వెనుక దాగుకొనుటకు సిద్ధపడుచున్నంత కాలము దేశం మనదికాదు. ఆచరణలో, తప స్సుతో, అదర్శప్రాయమైన జీవితముతో దేశాన్ని నడిపించగల ఏకైక మహానాయకుడులేడు. ఇట్టి పరిస్థితులలో యుగంధరుని ప్రజ్ఞ, తిమ్మరుసు ధైర్యము, చాణుక్యుని రాజనీతి, మహాత్మునివంటి త్యాగముకల పటేలుమాటలో నిలబడలేకపోతే సమ

దగ్గరిపతికి వున్నగాని, ముఖ్యకేంద్రములకు నీడ గాని, కాంగ్రెసుకు దేశభక్తిగాని కలుగజాలవు. నిలిచిను నిలువజాలవు.

నేను కంచె చేను మేయుచున్నది. ముందుకొని వచ్చుచున్న కారుచీకట్లలో వెన్నుగాచి కోట్ల కొలది భారతీయులు పరితపించుచున్నారు. భార తీయ రథాన్ని లాగుచున్న వున్నతాశ్వములు రెండు ఒక్కమాటు దూకుటలేదు. ఒక్కదాని అనుగుణేయుటలేదు. ఒక్క కొరడాక్రింద నడ చుట లేదు. ఒక్క గమ్యస్థానముకు పోవుట లేదు. భిన్నభిన్నమై, ఉక్కచింపిన విస్తరివలె చీలిపోవుచున్న ప్రాంతములను కూడగట్టి, ఒకరిపై నొకరు కత్తులు దూసుకొనుచున్న సోదరులను కలియదీసి, దెబ్బలంపుకు బదులు ప్రేమతోను, దండనకు బదులు ఆదరణతోను, భారతీయనావను నడిపింపగల మహాశక్తి జనవరి 26 తారీఖున హిందూదేశ గద్దెను అధిష్టించగలరాజేంద్రప్రసాదు గారేనని సామాన్యప్రజలు చకోరములవలె ఎదురు చూచుచున్నారు. ఇంతకూ పర్యవశ్యమనిదయా ఎట్లున్నదో?


## కుష్ఠు * బొల్లి

మేహావుచ్చలు — సెగ — సవాయి వగయిరా వ్యాధులకు గ్యారంటీ చికిత్స. వెంటనే వ్యాటలాగుకు వ్రాయుడు.

జి. వి. రెడ్డి - ప్రొప్రయిటరు.

వి. రెడ్డి అండ్ కో., [రిజిష్టర్డ]

గోపాలపురం — తూర్పు గోదావరిజిల్లా.

—(వయా) - రేలుకు—

## గనోక్యూర్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.


## Tender Notice

★

Sealed tenders for the following for the year 1950–51 will be received by the Commissioner, Nellore Municipality up to 3 P.M. on 22-2-1950.

(1) Supply of Miscellaneous and stationery articles.
(2) Supply of Diet articles and cow milk to the Victoria Jubilee Hospital.
(3) Supply of Raw drugs to the Unani and Ayurvedic Dispensaries.
(4) Printing & Binding works.

Tender forms can be had at As. 4/- each for all except for stationery articles which is As. 8/- per form. Further particulars on application.

D. Viswanatha Reddi,
*Commissioner.*


అందమంతా యిందులోనే ఇమిడివున్నది

ఎవరమ్మా తయారుచేసింది?



గుండాం వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు

నగలవర్తకులు — నెల్లూరు.

## పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల - తూర్పువీధి.

తిరుచునాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్ళవీధి - తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొరుకును —



## శాస్త్రీయమైన భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు

## ధాతువృద్ధికి

* ఆనందరసాయనము

★ సీసా 1-కి రు 5-0-0 లు

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు.

ట్రంకురోడ్డు—నెల్లూరు

## పరిణామశూలలకు
**Gstric & Deuodenl Ulcers**
దివ్యౌషధము



ఈవ్యాధిఆరోగము తీర్చము అగున ప్పడు ఏర్పడు ను. కడుపునొప్పులు ఎన్ని సంవత్సరములనుంచి యుండినను. ఎంత పోడావుప్ప నేవించియుండినను, ఏ వయస్సులో యుండినను గ్యారంటీగా 100-కి నూరుకేసులు బాగుచేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధం రు 20-0-0 లు.

అనేక వేలమందికి బాగుచేసియున్నాము.

పి. సుబ్రహ్మణ్యం-లక్ష్మీపురం- నెల్లూరు
(పరిణామశూలలకు స్పెషలిస్టు.)



## చమత్కార గణితము

మంచిజ్ఞానం - మనోబలం - తెలివినిచ్చు రసవంతములైన చిత్రవిచిత్ర లెక్కలు - చిక్కు ప్రశ్నలు - యుక్తిలెక్కలు - తమాషాలెక్కలు వున్నవి. మీవద్ద వుండవలసిన పుస్తకం వెల 2/8/- రిజిస్ట్రరు పోస్టుచార్జి 0-6-0 లు. వి. పి. లేదు.

డబ్బు ముందు పంపు.

పి. ఆర్. జనార్ధనంనాయుడు,
చిలకలూరిపేటపోస్టు - (గుంటూరుజిల్లా)


# యుగంధరుని ప్రజ్ఞ, తిమ్మరుసు ధైర్యము
# చాణక్యుని రాజనీతి, మహాత్ముని త్యాగము
# గల పటేలు మాటకే విలువలేకపోతే—

## సముద్రపు నీటికి ఉప్పుగాని, సూర్యకిరణాలకు వేడిగాని, కాంగ్రెస్‌కు దేశభక్తిగాని కలుగజాలవు. కలిగినను నిలువజాలవు—

# ప్రేమతో, ఆదరణతో భారతనావను
# నడిపింపగల మహావ్యక్తి
# రాజేంద్రప్రసాద్ గారే!

ఇండియా తూర్పు, ఉత్తర, పశ్చిమ సరిహద్దులలో విరోధివర్గముల కారుమేఘములు రాజకీయ ఆకాశాన్ని దట్టముగా కప్పుచుండుట జాత్యంగుడికి కూడా కనుపడకపోదు. ఇట్టి తరి ఇండియా నేత, రక్షణాధికారి వుపసచివుడు, గాంధీగారి అగ్రశిష్యుడు పటేలుకన్న సరియైన త్రోవను చూపించుటకు అర్హతగలవాడు మరొకరులేరు.

బెంగాల్ ప్రాంతము, దేశంలో చెలరేగుతున్న పార్టీ కక్షల రూపానులో చిక్కుకొని, ముడిగుండము వలె నానాటికి ప్రమాదకరమగుచున్న కాంగ్రెసు పరిస్థితులను తారుమారుచేసిన సంగతి, హిందూ



శ్రీ వెన్నెలకంటి
## రాఘవయ్య

దేశీయుల మనస్సులకు చక్కగా ఎక్కినట్లులేదు. సుభాషచంద్రబోసు బ్రతికియున్నను, చనిపోయినను ఆయన పేరును తిరుగుబాటు కొరకై శరత్‌బోసు బాహాటముగా వుపయోగించుచున్నాడు. అతని కోర్కె ఫలించినట్లయితే సుభాషబోసు అండక్రింద హిందూదేశములోని కమ్యూనిస్టులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరోధం కల్గించుకొన్న ఆరాచకులు, రష్యా, చీనా ఎగ్రతుపాకులను మన ప్రజలపైకి దాడుచేయుట తప్పునిసరి. అస్సాం సరిహద్దుపైన నివసించుచున్న ఖాసీ, నాగా మొదలగు ఆడవిజాతుల అసంతృప్తిని ధనమూలకముగాను, అనేక ఆశలు కల్పించుచూ ప్రకోపింపచేయుచున్న తూర్పుపాకిస్థాన్ రాజకీయనాయకుల చతురత గట్టుమీరిపోవుచున్నది. చీనా, రష్యా కమ్యూనిస్టులు రజాదివే కమ్యూనిస్టైన తెలంగాణా దళనాయకులద్వారా ఆరాచకాన్ని, కిరాత ప్రజలలో కల్పించుచుండుట గత మూడు మాసములలో గొంతులుకోయబడ్డ 360 తెలుగు కర్షకుల బలములే రుజువుపరచుచున్నవి. శరత్‌బోసును కమ్యూనిస్టు అనవలెనో, సోషలిస్టని పిలువవలెనో, వారి గత చరిత్ర సూచించుటలేదుగదా, యీనాటి పనులు కూడా తెలుపుటలేదు. బెంగాలు ప్రజలు వారికి చేదోడు వాదోడుగా వున్నారో లేదో కూడా తెలియుటలేదు. కలకత్తాలోని నేటి పీభత్సం కేవలం పోటీ కాంగ్రెస్ నాయకులలో కల్గిన తగాదాల విపరీతమో, లేక అంతర్గతమైన ప్రజల సామాన్య అసంతృప్తియో, లేక రుపుగు వారుగు కమ్యూనిస్టు కేకాల ప్రోత్సాహంతో పుట్టున్నమైన, ప్రజల తరమైన నిష్కలర్షి కిరాతా నిర్ణయించలేకున్నాము.

ఇక టిబెట్ ప్రాంతంలో పట్టుగుర్తుంతోనో, బింగాళి హావ్యలతోనో కృపైపడే పాతకాలపు లామాలకు సుశిక్షితమైన కమ్యూనిస్టు దళాలను ఎదుర్కొను శక్తి వున్నదని వారే అనుకొనుటలేదు. ఈ ప్రాంతమునుండి యిదివరలో బ్రిటిష్ కుండిన ఆశలు, అందువల్ల కల్గిన రక్షణభారము, చీనాలో సన్నగిల్లినట్లేయిప్పటుగూడా స్మృతిగా అంతర్థానమైపోవుచున్నది. ప్రాత రాజ్యాలనే వదలుకొనుచున్న బ్రిటిష్ సామ్రాజ్యము క్రొత్త యుద్ధాలకు సిద్ధముగాలేదన్న సంగతి, చీనా సాకులోని సీటవల తచాతమాపకుచున్న నేటి హాంగ్‌కాంగు బ్రిటిష్ సేనల మనోవృత్తియే తేటతెల్లముగ చాటుచున్నది. ఇండియా టిబెట్‌ను సంరక్షించుటకు గాని, అప్పటుకు మన సేనలను తరలించుటకుగాని, కేవలం ఆదుర్దవల్ల చీనా టిబెట్ సరిహద్దులలో అప్పటుకుగాని వుండవలసినంత హోదాను నోచుకొనకున్నది. కాంగ్రెస్ యుద్ధాలకు అనాదినుండి అలవాటుపడిన ఖద్దరు నాయకుల వాచాలత్వముగాని, వుపన్యాసములుగాని, వారి పత్రికల అంకోళంగాని, విరోధిని ఆపలేవని, వారు ఎంత త్వరగా తెలుసుకొంటే అంత మంచిదని భయకంపితులైన హిందూ దేశీయుల విస్పష్టమైన వేడికోలు.

ఇది యిట్లుండగా వుత్తర పశ్చిమ సరిహద్దు నిరంతరయుద్ధం పఠానుల పఠాన్లు ఉటీలలో వారి స్థాను విభేదములవల్ల కొంతకాలము క్యాంప్లుగా పోరాట్టు కొన్నను నిరపరాధులైన, నిరాయుధులైన అనుదినము జరుపుచున్న సరిహద్దుదాడులు జవరల్ కరియప్పకు విశ్రాంతినిచ్చుటలేదు. ఇండియా ప్రధానమంత్రి అమెరికా పర్యటనము మనకు విద్యాన్ని సంపాదింపలేకపోయినదిగదా, కనీసం సానుభూతినిగూడా సంపాదింపలేక పోయినది. ఇంగ్లండును ముందుకుదోసి ఘర్మౌలాయుద్ధాన్ని పర్షియాలో జరిపించుటకు సిద్ధపడుచున్న ట్రూమన్ రాజనీతి నెహూర్కు వెనువెంటనే బాసటగా వుండజాలదు. ఇక గత రెండు యుద్ధములలో ముందడుగువేసి, ఇండియులను, యింగ్లీషువారిని మొదటి కబళముగా బలియిచ్చుటలోపాక అమెరికాయొక్క శాశ్వత ఋణబాధకులోనై యింగ్లండు అంతటి హిమాలయపాటుపాటును చూడలేదు. పారి చేయుదలచుకోలేదు. ఎవరు ముందు రష్యాకు ఎరగావలను అన్న ప్రశ్నే విరోధా, ఏషియాలోని చిన్న దేశములను నేడు బాధించుచున్నది. అమెరికాను నమ్ముకొన్నచీనా అంతర్థానమైనది. ఇంగ్లండును నమ్ముకొన్న బర్మా సగందప్పి శల్యావిశిష్టమైనది. టిబెట్టు ఎర్రసంగును స్వీకరించుటకు సిద్ధపడుచున్నది. ఇండియా సరిహద్దులలో నిల్చుకొని ఆయోమయ స్థితిలో ఆచిక్కులను సవరించుకుంటూ, గాంధీటోపీని సవరిస్తుకొంటూ, రేపు చేయవలసిన రాజకీయ వుపన్యాసాన్ని యూరోపు నియోధల ఆక్రందనలమధ్య, సమ్మెదారుల కేకలమధ్య, బ్లాక్‌మార్కెట్ దారుల యూనడింపులమధ్య, కాంగ్రెస్ నాయకుల అంతఃకలహముల మధ్య, కోట్లకొలదిగా చేరిన కృత్రిమ కాంగ్రెస్ సభ్యులమధ్య, సిద్ధపరచుకొనుచున్నది.

ఇంగ్లండుకు, అమెరికాకు స్నేహాలున్నాయని సైహాటు. ఇరువురూ ఒకటేనేనని కమ్యూనిస్టుల వాదం. చీనా రష్యాలో అంతర్భాగమని జాగ్రత్తపడ్డ పటేల్ వంటి నేతుల దీర్ఘాలోచన. నెహ్రూ స్టాలిన్‌తో బహిరంగముగా సంధి చేయుటకు అవకాశం సాధ్యపడదని నెహూర్ తిరస్కారవాదం.

ఇట్టి ఆయోమయస్థితిలో యిండియాప్రభుత్వం కర్తవ్యాన్ని నిర్ణయించుకొనుట సులభసాధ్యంగాదు. వదలిపోయిన బ్రిటిష్ ప్రభుత్వస్థానంలో ఈ. వ. తప్పకుండా వారి సూత్రములను, పద్ధతు

—తరువాయి 11 పేజీలో


# మంచి ఇండ్లనివేశ స్థలములు
## అమ్మకానికి సిద్ధంగావున్నవి

నెల్లూరులో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం తాలూకు నివేశములు సదరుదేవాలయం ట్రస్టీలవల్ల శ్రీఅత్తివరపు వెంకటరామరెడ్డి, బెజవాడ సుబ్బారెడ్డి, లేటు తలుపూరు వెంకట సుబ్బయ్యశెట్టిగార్లకు విక్రయంవల్ల లభ్యపడి, కొండమూడి శేషగిరిరావు గారు మొదలగు తాలూకు ఘామిన్ని దైవార్కి విక్రయంవల్ల లభ్యపడి, దర్మిలా అత్తివరపు వెంకటరామరెడ్డి, లేటు తలుపూరు వెంకటసుబ్బయ్యశెట్టి వగైరాలు విభాగములుచేసుకొని, తూర్పుతట్టు అత్తివరపు వెంకటరామరెడ్డి + బెజవాడ సుబ్బారెడ్డి గార్లకున్ను, పడమరతట్టు లేటు తలుపూరు వెంకటసుబ్బయ్యశెట్టివగైరాలకున్నూ రాబడినది.

పైవార్లకు వాక్కు అనుభవంగల రైలుకట్టకు తూర్పునయున్నూ, సర్వేపల్లి కాల్వకు పడమటకు మధ్యయుందు నివేశస్థలములు విక్రయమునకు సిద్ధముగాయున్నవి.

**Lay Out** చేసి, గవర్నమెంటువారివల్ల అప్రూవు కాబడి, అన్నివసతులు కలిగి టవున్‌కున్నూ, స్టోన్‌హౌస్‌పేటకున్నూ సమీపములోయున్నవి.

సదరు స్థలములను కొనదలచినవారు ప్లాట్ల డీటైల్సు వగైరా యీక్రిందవారివల్ల తెలుసుకోవచ్చును.

అత్తివరపు వెంకటరామిరెడ్డి
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.



# నేషనల్‌లాడ్జి - నెల్లూరు

నెల్లూరులోనేగాదు, ఆంధ్రదేశమందంతటా
పేరు బడసినది

*

భోజనము
ఫలహారము
కాఫీ
యీమూటికి మా ప్రత్యేకతే పేరు

జి. వి. రమణారెడ్డి - ప్రొప్రయిటరు.

అభిప్రాయాలు: 11 వ పేజీకొరవ

# దోపిడీ హింసలులేని, సర్వసమానత్వంతో ఆత్మాభివృద్ధికి సమానావకాశాలనిచ్చే సమాజాన్ని సాధించడానికి తోడ్పడును

దేశానికి అత్యవసరమైన ఒక ప్రాథమిక మార్పును చేకూర్చటానికి ఈ రాజ్యాంగం చాలినంత అవకాశాన్ని కలిగించి, మన ఆదర్శమైన, దోపిడీ హింసలులేని, సర్వమానవసమత్వంలో, ఆత్మాభివృద్ధికి సమానావకాశాలనిచ్చే సమాజాన్ని సాధించటానికి తోడ్పడుతుంది."

—శంకరరావ్ దేవ్.

*　　*　　*

## "నూటికినూరుపాళ్లు ప్రజల రాజ్యాంగము"

"...వయోజనులందరికీ వోటింగ్, ప్రాథమిక హక్కులను ప్రసాదించే ఈ రాజ్యాంగాన్ని, మంచి మనసుగలవాడెవడుగానీ, ప్రజాస్వామ్య సూత్రాలను నెరవేర్చటంలేదనీ, ప్రజాజీవిత విషయపరిపాలనయందు ప్రజాసమ్మతి కెక్కువ అవకాశం లేదనిగానీ చెప్పజాలడనితలుస్తున్నాను-...మన రాజ్యాంగం ఒక సోషలిస్టు రాజ్యాంగము కాదు, ఒక కమ్యూనిస్టు రాజ్యాంగము కాదు, పోతే ఒక పంచాయతీరాజ్యరాజ్యాంగము అంతకంటేకాదు. మనది ప్రజల రాజ్యాంగం. దేశాన్ని సౌఖ్యదాయకంగానూ, అభివృద్ధి ఫలితం గానూ చేయగల సోషలిజంలో కానీ, మరో ఇజంలో కానీ, ప్రయోగాలుచేసి చూడటానికి కావలసినంత స్వేచ్ఛావకాశాన్ని యిస్తుంది. తమకు ఇష్టమైన రాజకీయ సిద్ధాంతాల ననుసరించి రాజ్యాంగం నిర్ణయించడం రాజ్యాంగ నిర్మాతలు చేయదగినపనికాదు. అందుకని, మన రాజ్యాంగాన్ని, నూటికినూరుపాళ్ళు ప్రజలరాజ్యాంగంగా తయారుచేసి వదిలిపెట్టడంవల్ల మంచిపనిచేశారు"

—గుమ్మిడిదల దుర్గాబాయి.

*　　*　　*

## "మహావిజయం"

రాజ్యాంగంలో అన్ని విధములా హర్షించతగిన విషయాలు కొన్ని వున్నాయనటానికి సందేహం లేదు. ప్రాథమికహక్కుల అధ్యాయం—అందులో కొన్ని ఆక్షేపణీయమైన అంశాలు వున్నాకూడా, దేశంలోని ప్రజలకు ముఖ్యంగా పీడితులైన అల్పసంఖ్యాకవర్గాలవారికి ముఖ్యమైన హక్కులన్నీ యిస్తున్నది. అల్పసంఖ్యాకులకు కొన్ని ముఖ్యమైన స్థానాలుకూడా చేస్తున్నది. ఉద్యోగస్థులను నియమించటానికి సంబంధించిన సూత్రాలను తీసికొనిచూడండి. వారి విద్యాసంపద, వారి సామర్థ్యంమీదనే దేశ భవిష్యత్తు ఎక్కువగా ఆధారపడివుంటుంది. ఏ వుద్యోగంలోకానీ, సమర్థతనుబట్టి తప్పితే వేరుదేనినిబట్టిగానీ యిక నియామకం జరగబోదని మనం నమ్మవచ్చు. తప్పకుండా, ఇది ఒక మహావిజయమే."

—పండిత హృదయనాథ కుంజ్రూ.

*　　*　　*

## నాస్తికరాజ్యాంగంకాదు

"నేటివరకు యిది కాగితంమీది రాజ్యాంగం మాత్రమే. 1950 జనవరి 26 వరకు అలాగేవుండిపోతుంది. ప్రారంభంతో పైకిలేచేక్షణం ఆగాడు వస్తుంది. ఎందుచేతనంటే దేశంలోని ప్రజల జీవితాలను నడిపించేది, కాగితంమీద రచింపబడ్డ రాజ్యాంగంకాదు. దానివెనక వెవున్న ప్రజాశక్తి నిజమైన పరిపాలనసాగించేది. మన మందరం వాంఛించే ప్రజారాజ్యాన్ని తెచ్చేది అదే... ఈ రాజ్యాంగాన్నిగూర్చి ప్రస్తావిస్తూ, యిది నాస్తిక రాజ్యాంగమనీ, దైవ మతాల రెండింటితో సంబంధం త్రెంచివేయబడటం ఒక మర్మమనీ, మతప్రసక్తిలేని (సెక్యులర్) ప్రజారాజ్యమనటంవల్ల, యిది నాస్తికరాజ్యాంగమని చెప్పబడింది. మనం మతాన్ని త్రోసిపారేయలేము అంటే, మన కార్యకలాపాలను నడిపించేవాడొక డున్నాడనే విశ్వాసాన్ని త్రోసియలేదన్న మాట. ఆ అర్థంలో మతాన్ని త్రోసేయలేదు కానీ మతాలను అనగా, ఒకమతానికి వేరొకమతానికి మధ్యనుండే సంఘర్షణలను త్రోసివేసేసింది."

—డాక్టర్ పి. ఎ. సేన్.

*　　*　　*

## "కేంద్రమును బలిష్టంచేయాలె"

"సుస్థిరమైన కేంద్రప్రభుత్వం ఉన్నప్పుడె చరిత్రలో భారతదేశంతలయెత్తుకోగలిగింది. లేకపోతే భారతచరిత్రలనేదే వుండదికాదు. అందుచేత మనంకేంద్రాన్ని బలిష్టంచేయవలసిన ముఖ్యావశ్యకతను మరచిపోరాదు"

—పండిత బాలకృష్ణశర్మ

*　　*　　*

## "ప్రజలేనిజమైన పాలకులుకావచ్చు"

"ఎన్నికైనాలోపాలు, లోపాలు, కొన్ని పరిమితులు పారపాట్లు, త్వరపాటువుంటే, అనుభవం వాటిని తెలియజేస్తుంది. మనం మానసికంగా విశ్వసనీయమై చక్కగా నడుచుకుంటే మనహృదయాలలో ప్రజల నుంచితిప్ప మరొకటి దనేది నిజమైతే, ఎన్నిలోటుపాట్లున్నాకూడా కొలదికాలంలోనే, ఈ రాజ్యాంగంద్వారా నిజమైన ప్రజాస్వామ్యాన్ని పొందవచ్చునని నానమ్మకం. ఒకవేళ వెంటనేకాకపోయినా, పది ఏండ్లలో లేదా పదియేండ్లలో, ఈదేశప్రజలు నిజమైన పాలకులుకావచ్చు.

—కె. టి. షా.

*　　*　　*

## "విజయం ప్రజలమీద ఆధారపడివుంటుంది"

ఒక కుంటి వాణ్ణి వడివడిగా నడిపించగల చెప్పులజోడు తయారుచేయగల వాడెవ్వడూ ప్రపంచంలో ఎక్కడాలేడు. దృష్టిపోయిన వాళ్ళనుచూడ గల్గునట్లుచేసే కంటిఅద్దాలుతయారుచేసే ఘటికుడెవడూలేడు. కురూపిని సుందరపురుషుడిగా చేయగల దర్జీ ఎవడూలేడు. అందువల్ల రాజ్యాంగంయొక్క జయాపజయాలు ప్రజల చేతుల్లో వుంటాయి. వారిమీదనే దాని విజయం ఆధారపడుతుంది.

—లక్ష్మీకాంత మైత్రి.

*　　*　　*

## "రాజ్యాంగాన్ని పవిత్రంగా ఎంచటాన్ని అలవర్చుకోండి"

రాజ్యాంగం చేయగలిగినదంతా, ప్రజలఇష్టం ప్రకారం జరుగుతుందని చెప్పటమే. ఈరాజ్యాంగం ఆ విషయాన్ని సంపూర్ణంగా నెరవేర్చిందని నా నమ్మకం. అందుచేత, మనకు విధ్యుక్తధర్మమేమనగా రాజ్యాంగాన్ని పవిత్రంగా ఎంచటాన్ని అలవరచుకోవాలి. ఈరాజ్యాంగంద్వారా ప్రజలు కోరింది సమకూరగలదని నమ్మకం చేకూర్చటం ద్వారానే, అది పవిత్రమవుతుంది. ఆ విధంగానే అది మిలిటరీశక్తిగానీ మరేశక్తిగాని ఏవిధంగా గానీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయలేదు."

—కేంద్రమంత్రి ఎ. సంతానం.

జయహే! జయహే!!
భారతభాగ్య విధాతా!
★
భారతదేశ పూర్ణస్వాతంత్ర్యదిన
మహోత్సవ సందర్భమున
మా అభిమానులు
మా మిత్రులకు
మా హృదయపూర్వక వందనములు
రాయవరపు శంకరయ్య & సన్సు
సిల్కు & క్లాత్ మర్చంట్సు,
ట్రంకురోడ్డు — నెల్లూరు

ఇండియా రిపబ్లిక్ అవతరణోత్సవమునందు వ్యాపారస్తులకు - అభిమానులకును - మా మనఃపూర్వక శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము. మా యందింతవరకు చూపిన ఆదరాభిమానము లినుమడుంగుల నభివృద్ధి జెందునని ఆశించుచున్నాము.
వేంకట్రామ అండ్ కో.,
ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు - బుక్ సెల్లర్సు & స్టేషనర్సు
ట్రంకురోడ్డు – నెల్లూరు

మందులేకుండా మీ తలనొప్పి పోతుంది!
★ ★ ★ ★ ★ ★
చేతిగడియారం మాటిమాటికి చెడిపోతున్నా - గోడగడియారం గంట వేళకు సరిగా కొట్టకున్నా - అలారం టైంపీసు మిమ్ముల వేకువ నిద్రలేపకున్నా
మీకు తలనొప్పి తప్పక పుడుతుంది
ఆ తలనొప్పికి మావద్ద దివ్యౌషధమున్నది – గడియారాల రిపేరులో నిపుణత్వము మావద్దవున్నది. అదే ఆ తలనొప్పికి పరమౌషధము—
ఫ్రండ్సు & కో., ట్రంకురోడ్డు - నెల్లూరు

విటా ★ అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేతరక్తప్రదరము—ఋతుశూలలు—ఋతుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుండుట—బలహీనము మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును—
వెల సీసా రు 2—8—0 లు
సి. ఆర్. గోపాల్ బ్రదర్సు—ట్రంకురోడ్డు :: నెల్లూరు

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
మామందుఅమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్ములవిముక్తులజేస్తుంది. దిగులుపడ నవసరంలేదు వారం మందు రు 7-0-0
డాక్టర్ బొమ్మా కేశవులు.
(పక్షవాతస్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

శిస్తు తగ్గుదలచట్టం:
ఒకటి 2 అణాలు పోస్టేజి 9 పైసలు
జమీన్ రైతు మేనేజరుకు వ్రాయుండి.

—జమీన్ రైతు—

| | |
|---|---|
| సాలుచందా | రు 6-4-0 |
| విడిపత్రిక | 2-0-0 |

★★★★★★ పాత ★★★★★★

చంద్రభవన్

ట్రంకురోడ్డు - నెల్లూరు

*

భారతరిపబ్లిక్ పర్వదినాన

26—1—50

ప్రారంభోత్సవం



Inaguration of the old

*Chandra Bhavan*

in Trunk Road - Nellore

**On 26-1-50**

The memorable Day of the

**INDIAN REPUBLIC**


# భారత రాజ్యాంగ విధానం

[4 వ పేజీ కొరవ]

అమలులోనికి వచ్చినప్పుడు మన యూనియన్ పౌరులుగ ఎవరెవరు వుండతగుదురో వారి విషయమై వివిధ రకములవారిని నమూదు పరిచియున్నారు. మన దేశములోనే స్థావర మేర్పరచుకొన్నవారిలో వారుగాని, వారి తల్లిదండ్రులలో నొక్కరుగాని ఈదేశములో జన్మించియుండిన పక్షమునగాని ఈచట్టము అమలులోనికివచ్చిన 5 సంవత్సరముల ముందటినుంచి అనగా 1945 సం॥ నుంచి ఈదేశములో నిలకడము ఏర్పరచుకొనియుండినపక్షమునగాని వారు ఈదేశస్థులగుటకు హక్కుగలదు. ఇదేప్రకారము పాకిస్థానమునుండి తరలివచ్చినవారికిని, మనదేశములోపుట్టి విదేశములలో నివసించుచున్నవారికిని పౌరసత్వము సంక్రమించునట్లు ఏర్పాట్లు చట్టములోనున్నవి.

## ప్రాథమిక హక్కులు

చట్టమునందు ప్రతిభారతీయునకునుగల ప్రాథమిక హక్కులు నిర్వచింపబడియున్నవి. కాని యివి పూరకనే వివరణలులేకుండ యథాతథముగ నుండక ఏఏసందర్భములలో ఎంతవరకు ఈ హక్కులు సాగగలవో అవధులతోకూడుకొని స్పష్టీకరింపబడియున్నవి. సర్వులకును సమానత్వపుహక్కు, అన్ని విధముల స్వతంత్రపుహక్కు, తమ్ము ప్రభుత్వముగాని యితరులుగాని అక్రమముగ వుపయోగించి హింసపెట్టుటను నిరోధించుటకుహక్కు, ఎవరిమతమునువారు యథేచ్ఛగ పాటించి ఆచరించుటకుహక్కు, సంస్కృతివిద్యలకుహక్కు, ఆస్తికిహక్కు, చట్టరీత్యా స్థితిగతులను బాగుపరచుకొనుటకుహక్కు - ఇట్లు చట్టములో అన్ని హక్కులను మనకు గల్లుగ నిర్వచింపబడియున్నవి. సర్వసమత్వపు హక్కును స్థిరీకరించుటలో అస్పృశ్యతను నిర్మూలించుచు, అట్టి విపరీతతకు దారితీయువారిని శిక్షించుటకు చట్టములోని 17 వ నియమము నిర్ణయించుచున్నది. 19 వ నియమము ప్రకారము వాక్స్వాతంత్ర్యము ప్రతిపౌరునికిగల్లుగను, ఆక్టే సమాసమావేశములను ఏర్పాటుచేసికొని సంఘములుగ నేర్పడి కృషిచేయుటకును, యిష్టప్రకారము దేశములో సంచరించుటకుగాని, నివాసమునేర్పరచుకొనుటకుగాని స్వాతంత్ర్యము ప్రతిపౌరునికి కలదనియు, ఆస్తిని సంపాదించుకొనుటకు, అనుభవించుటకు, యిష్టమువచ్చినట్లు వినియోగించుటకును, ఏవృత్త్యోగముకైనను అవలంబించి జీవించుటకు కొన్ని నియమములప్రకారము స్వాతంత్ర్యము ప్రతివానికిని కలదనియు చట్టము తెల్పుచున్నది. అంతేకాదు, వ్యక్తి స్వాతంత్ర్యమునకు లోపములేకుండుటకు తగినరక్షణ కొరకు నిబంధనకూడ చట్టములోనున్నది.

వ్యక్తి స్వాతంత్ర్యమును రక్షించుబాధ్యత న్యాయశాఖపైనగాక పార్లమెంటువారిపైననే వుంచియున్నారు. ప్రభుత్వము నిరంకుశముగ పౌరుని బాధపెట్టుటకు వీలులేనట్లు నిబంధనకూడ చేర్చియున్నారు. దీనిచే విశేషనలేని నిర్నిమిత్తముగ అరెస్టుచేయుట, దీర్ఘకాలము విచారణ లేకయే జైలులోవుంచుట దీనిని నివారించుటకు తగిన సదుపాయములు ఏర్పడుచున్నవి. న్యాయశాస్త్రప్రకారముతప్ప యితరమార్గముగ ఎవరి ఆస్తినిగాని బలాత్కారముగ తీసికొనుటకుగాని పరిష్కరించుటకుగాని వీలులేదని చట్టము చెప్పుచున్నది. అట్లుగాక ప్రజాక్షేమముకై కొన్ని కారణములవలన పౌరులఆస్తిని ప్రభుత్వము తీసికొనవలసిన సందర్భములు వచ్చినప్పుడు న్యాయశాస్త్రరీత్యా వారికి చెందవలసిన నష్టపరిహారము నిర్ణయింపబడును. శేష విధేయనియమములను పాటించి ఎప్పుడెప్పుడు ఎట్లు అత్యవసరము యిష్యకలదియునోకూడ న్యాయశాస్త్ర చట్టముప్రకారము తెల్పబడినట్లు చట్టము నిబంధించియున్నది. చట్టరీత్యా పౌరునికిగల ప్రాథమిక హక్కులకు ఏలాటివిరోధముగలిగినను అందువిషయమై సుప్రీంకోర్టువరకు ఫిర్యాదు చేసికొనుటకు అవకాశముకూడ చట్టములో కల్పింపబడియున్నది. ఈ నిబంధన చాల ముఖ్యమైనది. ఇదియే లేనియెడల ప్రభుత్వము నేనిమ పద్ధతిలో పైశాచిక విహారమును చేయుటకు అవకాశము ఉండెడిది. అందుకై హైకోర్టువారికి సుప్రీంకోర్టువారికి స్వాతంత్ర్య నిర్ణయింపబడియున్నది.

## ప్రభుత్వవైఖరి — బాధ్యత.

చట్టములోని కొన్ని నిబంధనలు ప్రభుత్వవైఖరిని బాధ్యతలను తెల్పుచున్నవి. పౌరుల ప్రాథమిక హక్కులను సంరక్షించుటకై ప్రభుత్వమునకు కొన్ని నిషేధములను చెప్పినట్లే చట్టములో ప్రభుత్వముయొక్క కర్తవ్యములుగూడ చెప్పియున్నారు. శాసనసభలును కార్యవర్గములవారును పాటింపవలసిన సూత్రములను చెప్పియున్నారు. ప్రభుత్వము పౌరులందరికిని తగిన జీవనోపాయములను కలుగజేయవలయుననియు, వారికితగిన ఉద్యోగములనుసూపెట్టి, విద్యాసౌకర్యములనుకూడ కలుగజేయవలయుననియు చట్టము ఉద్ఘాటించుచున్నది. నిరుద్యోగములేనట్లు సహాయము చేయుటయేగాక ముసలివారికి, రోగిష్టులకు, అంగవైకల్యము కల్గినవారికి ప్రభుత్వమురక్షణమార్గమును ఏర్పరుపవలసినట్లు ప్రభుత్వకర్తవ్యమును నిర్దిష్టముచేసియున్నది కూలివారికి పరిశ్రమలలో, కర్మాగారములలో పనిచేయువారికిని ప్రసవసందర్భములలో కార్మికస్త్రీలకు కొన్ని వసతులనుకల్పించి, ప్రభుత్వము వారిని సంరక్షింపవలయుననిచట్టముచెప్పుచున్నది. ఈవిధముగ కూలివాలి చేయువారలకు మేలు కలుగజేయుట ప్రభుత్వపుబాధ్యతయే. అంతేకాదు ప్రతిపౌరునికి 14 సంవత్సరముల వయస్సు వచ్చువరకు నిర్బంధముగ ఉచితముగ విద్యాభ్యాసమును ఇచ్చుటకు ప్రభుత్వముపూనిపడియుండవలయును. చట్టములో మద్యపదార్థనిషేదము విధింపబడియున్నవి. దేశరక్షణకును అంతర్జాతీయ శాంతికిని ప్రభుత్వము శ్రమించవలయుననియు చట్టము ఘోషించుచున్నది. ఇంతవరకును చట్టముయొక్క స్వరూపమును స్థూలముగా నెరిగియున్నాము. ఇక పరిపాలనాధికారమువహించువారిని గురించి తెలిసికొందము.

## యూనియన్ అధికారులు:

మునుపే తెలిపిన విధముగ యూనియనునకు సర్వాధికారి ప్రెసిడెంటు లేక అధ్యక్షుడు. ప్రభుత్వము ప్రెసిడెంటు పేరులోనే నిర్వహింపబడును. పరిపాలనాకార్యకలాపము ప్రెసిడెంటుచేతిలోనిది కేంద్రశాసనసభనుండియు, సంస్థానముల శాసనసభనుండియు ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులలో అన్ని ప్రాంతములవారికి ప్రాతినిధ్యముండునట్లు ఒకనియోజక వర్గము నేర్పరచి అందునుండి వారివలన ప్రెసిడెంటు ఎన్నిక జరుగును. అట్టినియోజకవర్గములో ఇతరసంస్థానసభ్యుల వోట్లమొత్తము కేంద్రశాసనసభనుండి ఏర్పడు వోట్ల మొత్తము సమానముగనుండవలెను. ప్రతి 5 సంవత్సరములకును ఒకసారి ప్రెసిడెంటును ఎన్నుకొనవలెను. ఒకసారి ప్రెసిడెంటుగ నుండినవారు తిరుగ ఎన్నికకు నిలువబడవచ్చును. చట్టవ్యతిరేకముగ ప్రెసిడెంటు ప్రవర్తించినపక్షమున అతనిని ప్రతిక్షణ నింద గోపనముగానించి తొలగింపవచ్చును. ప్రెసిడెంటుతరువాతనే అతనితరువాత వైస్ ప్రెసిడెంటు (ఉపాధ్యక్షుడు) అను అధికారికూడ ఉన్నారు. ఇతనిని కేంద్రశాసనసభయే ఎన్నుకొనును. ఇతని అ

— కొరవ 15 వ పేజీలో


AUTHORISEDDEALERS

FOR MURPHY *Radio*

T. A. 128 List Rs. 750



A. C. 6 Valves Set

T. A. 126 List Rs. 5E0



A. C. 5 Valves Set

&

T. B. 127 Battery Set List Rs. 650.

JUST ARRIVED

**"R. C. A." Dry Battery Sets**

Model 4 Q. B 3

3 Bands Price 450

**"Peter Pan"**

2 Bands English

make Rs. 290

DEALERS in :—Radios, Gramaphones, Records.

DISTRIBUTORS for:—Young India Records.

UNDERTAKERS of:—All kinds of Electrical Installations, Gramaphone and Radio Service.

**GENERAL RADIO Co.,**

TRUNK ROAD :: NELLORE

(14 వ పేజీ కొరవ)

కాలకాలము 5 సంవత్సరములు. వైస్ ప్రెసిడెంటు అయినవారు కేంద్ర శాసనసభలోని పై సభకు ఎక్స్ అఫీషియో ప్రెసిడెంటు అగుచున్నారు. ప్రెసిడెంటుస్థానము ఖాళీయున్నప్పుడుగాని క్రొత్తగా నూతన ప్రెసిడెంటు పదవీకి వచ్చువంతవరకు వైస్‌ప్రెసిడెంటు ఆస్థానము వ్యవహరింపవలయును. అనారోగ్యముగ ప్రెసిడెంటు తీరలేనప్పుడు విదేశములకుపోయినప్పుడుకూడ తాత్కాలికముగ వైస్‌ప్రెసిడెంటే తాత్కాలిక అధ్యక్షుడుగ పని చేయవలసియున్నది.

ఇంగ్లాండువారి ప్రభుత్వములో రాజునకును పార్లమెంటు మంత్రివర్గమునకును ఎట్టిసంబంధము కలదో అటువంటి సంబంధము ప్రెసిడెంటునకును అతని మంత్రివర్గమునకునుకలదు. ప్రెసిడెంటుకు సహాయకులుగను, సలహాదారులుగను రెండవశాసన సభ అనగా జనసభకు (హౌస్ ఆఫ్ పీపిల్) బాధ్యత వహించుచున్న మంత్రులుందురు. ప్రెసిడెంటుచే [illegible] స్థానము నియమింపబడిన కాలమువరకు మంత్రులు పరిపాలనసాగింతురు. ప్రెసిడెంటు యెల్లప్పుడును మంత్రులసలహా గైకొనుటకు బద్ధుడని చట్టము నియమింపలేదు. కాని వానివిషయమై కొన్ని మర్యాదలను మంత్రివర్గమువారును ప్రెసిడెంటును పాటింపవలసినట్లును, అవసరమైన విధానమును వారిపరస్పర సమాలోచనమున తేలవలసినట్లును వదలిపెట్టియున్నారు.

## యూనియన్ పార్లమెంటు

పార్లమెంటులో రెండు శాసనసభలుకలవు. మొదటిది కౌన్సిల్ ఆఫ్ స్టేట్ అనబడు ఉన్నతసభ. రెండవది హౌస్ ఆఫ్ పీపిల్ అనబడు జనసభ. కౌన్సిల్ ఆఫ్ స్టేటులోని సభ్యుల సంఖ్య 250. వీరిలో 12 మందిని ప్రెసిడెంటు సూచింపవలయును. మిగిలినవారు ఆయా రాష్ట్ర సంస్థాన ప్రభుత్వములనుండి వచ్చిన ప్రజా ప్రతినిధులుగనుండవలయును. ప్రెసిడెంటు సూచింపవలసినవారు సారస్వతములో, విజ్ఞానశాస్త్రములో, కళలో, సాంఘికసేవలో, తదితర సంస్కృతి విషయములలో ప్రత్యేకనిపుణత్వ సాధించినవారైయుండవలెను. లేక అందులో ఆచరణాత్మక అనుభవముగలవారైయుండవలయును. చట్టములోని 4-వ షెడ్యూలులో ఆయాసంస్థానములనుండి ఎన్నుకోవలసిన సభ్యులసంఖ్యను జనాభాననుసరించి చేర్కొనియున్నారు. శాసనసభలుగల సంస్థానములనుండి ఈ ప్రతినిధులను ఆయా శాసన సభలవారు ఎన్నుకోవలయును. అట్టి శాసనసభలు లేనప్పుడు పార్లమెంటు విధించిన ప్రకారము ఆ ఎన్నికజరుగవలెను.

కౌన్సిల్ ఆఫ్ స్టేట్ శాశ్వతసభ. దానిని రద్దు చేయుటకువీలులేదు. కాని ప్రతి రెండుసంవత్సరములకు ఒకమారు దానిలోని సభ్యులలో మూడవవంతువారు విరమించుకొనవలసియున్నది.

జనసభలో 500 కన్న అధికముగాని సభ్యులుందురు. వీరుఆయా రాష్ట్ర సంస్థానములలోని వోటరు జాబితాలోనున్న వోటర్లచే నేరుగా ఎన్నుకొనబడుదురు. ప్రతి 7½ లక్షజనమునకు ఒక ప్రతినిధియైనను అధమ పక్షముండునట్లును, ప్రతి 5 లక్షలజనాభాకు ఒక ప్రతినిధికన్న అధికముండునట్లును ఏర్పాటు గావింపబడియున్నది.

జనసభ ప్రతి 5 సంవత్సరముల కొకమారు పునర్నిర్మింపబడును. అప్పుడు నూతన ప్రతినిధులను ఎన్నుకొనవలెను.

ఎలక్షన్లు నిష్పాక్షికముగ జరుగుటకు వీలుండునట్లు ఎలక్షను అధికారులు ఆవ్యవహారము పార్లమెంటు యొక్కయు ఆయారాష్ట్ర సంస్థానముల శాసనసభల యొక్కయు పర్యవేక్షణక్రింద జరుగునట్లు తీర్మానింపబడియున్నది. ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటు ఎన్నికలు ప్రెసిడెంటుచే నియమింపబడిన ఒక కమీషనర్ వారి ఆధీనమున జరుగును. ఇట్టి విధముగనే ఎలక్షను ప్రధాన కమీషనరుకు ప్రభుత్వ కార్యవర్గమువారి ప్రమేయముగాని జోక్యముగాని ఉండదు. అట్టి సందర్భమున అధికారికి నిర్ణయింపబడియున్నది. కులతత్వములు మత తత్వములు గల ప్రత్యేక నియోజకవర్గములు ఇకలేవు. వానికి స్వస్తి చెప్పబడినది.

జనసభకుగాని కౌన్సిల్ ఆఫ్ స్టేటుకుగాని వోటింగ్ చేయు హక్కు ప్రతి వయోజనునికిని ఇవ్వబడియున్నది. కోరినట్లు పార్లమెంటును పిలుచుటకుగాని ముగింపుచేయుటకుగాని అధికారము ప్రెసిడెంటునకుగలదు. పార్లమెంటుయొక్క ప్రతి ఆరంభసమావేశమప్పుడుకూడ ఇంగ్లాండులో రాజు పార్లమెంటునకు ఉపన్యసించునట్లు ప్రెసిడెంటుకు ఉపన్యాసము చేయుటకధికారము ఇవ్వబడియున్నది. ఆ ఆదేశమునపై చర్యకూడ జరుగవచ్చును. ఆ ఉపన్యాసములో ప్రెసిడెంటు ప్రభుత్వ విధానమును సూచింపవచ్చును.

ద్రవ్యవిషయమైన బిల్లులు తప్ప ఇతరబిల్లులు దేనినైనను కౌన్సిల్ ఆఫ్ స్టేటులోగాని జన సభలోగాని ప్రవేశపెట్టవచ్చును. పిమ్మట ప్రెసిడెంటు సమ్మతించనిచో చట్టము కాదగును. అటువంటి బిల్లుల విషయములలో ఏదైన తగాయిదా వచ్చెడి పక్షములో, ప్రెసిడెంటు రెండు శాసన సభలను జరిపించ్చుగా, అందు చర్చజరుగగా వారిలో అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడిన యెడల బిల్లు రెండు శాసనసభల అంగీకారమును పొందినట్లు భావింపబడి శాసనమగును.

ఆర్థిక విషయమైన ఏబిల్లునైనను జనసభలోనే ప్రవేశపెట్టవలయును. అక్కడ అది ఆమోదమును పొందిన పిమ్మట కౌన్సిల్ ఆఫ్ స్టేటుకు దానిని పంపవలెను. కౌన్సిల్ ఆఫ్ స్టేటు తన సిఫారసులతో 14 దినములలోపల దానిని తిరుగ జనసభకు పంపవలెను. ఈ సిఫారసులను జనసభకు పంపవలెను. ఈ సిఫారసులను జనసభను అంగీకరింపని పక్షమున జనసభ ఉద్దేశము ప్రకారమే బిల్లు చట్టముగాగలదు. జనసభ తీర్మానించెడి ప్రతి ఖర్చును ఒక శాసనముద్వారా స్థిరీకరింపవచ్చును. అవసరముగ వలసిన ఇతర సప్లిమెంటరీ గ్రాంట్లను అధిక గ్రాంట్లను చర్చించి తీర్మానించుటకుకూడ చట్టము అవకాశమొసగుచున్నది. ఇందువలన ప్రభుత్వ బడ్జెటు విషయములో జనవాక్యమునకు గల ప్రాధాన్యము దృఢముగ నెలకొల్పబడియున్నది.

—సశేషము.

## రైతు పంచాంగం

— గమనిక —

కుజునకు కన్యారాశిన స్తంభన శుక్రునకు మకరరాశిన వక్రాతిచారములుగలవు. ఇట్టిందుచే దేశమున నానావిధ భయములు సంభవించును.

— శుక్రోదయము —

1950 ఫిబ్రవరి 2 తేది శుక్రోదయమువలన వర్షయోగమునకు కారణము, శాస్త్రవచనం వృష్టి ర్వాక్యార్ఘ్వోదయే-

— జనవరి —

27. శుక్ర నవమి రాత్రి 12.2 గం॥ వరకు
28. శని దశమి రాత్రి 1-57 గం॥ వ
29. ఆది ఏకాదశి రాత్రి 3.27 గం॥ వ
30. సోమ ద్వాదశి తె 4-36 గం॥ వ
31. మంగళ త్రయోదశి తె 5.7 గం॥ వ

— ఫిబ్రవరి —

1 బుధ చతుర్దశి తె 5.12 గం॥ వ
2 గురు పూర్ణిమ తె 4.37 గం॥ వ

స్వాతంత్ర్యదిన
అభినందనలు

భారత పూర్ణస్వాతంత్ర్యదిన సందర్భమున మా అభిమానులెల్లరకు మా హృదయ పూర్వక అభినందనలు తెలుపుటకు ఉత్సాహముగ నున్నది.

ఇకముందు కూడ యీ సంస్థ దేశాభ్యుదయమునకై యథావిధి పాటుబడగలదని విశ్వాసమును వెలిబుచ్చుచున్నాము

* * * *

న్యూ ఇండియా
అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
బొంబాయి.

26th.
JAN. 1950
We extend our hearty greetings to all our customers on this unique occasion.
ELEGANT STORES.

మదాసులో
నెల్లూరులాడ్జి
188, గోవిందప్పనాయకవీధి,
జార్జిటవున్.

మదాసుకువచ్చే ఆంధ్రులకు సరియైన వసతులు లేక బాధపడుచున్నారు. కావున అట్టివారి సదుపాయార్థం మేము పై చిరునామాతో హోటలు స్థాపించాము. బ్రాహ్మణభోజనం – గదులు – స్నానానికి వేడినీళ్లు – అన్ని వసతులువున్నవి.

తమ ఆగమనమునకు కాంక్షించుచున్న :మీవాడు
యేల్చూరు హజరత్తయ్య శెట్టి

# త్వరలో రానున్న మహత్తర చిత్రములు

అంజలి, నాగేశ్వరరావు,
ఎ. వి. సుబ్బారావు, సూర్యప్రభ
నటించిన

## తిలోత్తమ
(తెలుగు)

డైరెక్టర్:
మీర్జాపూరు రాజావారు

★

అంజలి
తదితరులు
నటించిన

## మాయావలై
(అరవం)

డైరెక్టర్:
మీర్జాపూరు రాజావారు

ఆంధ్ర - సీడెడ్ - నైజాములకు:
చమ్రియాటాకీస్

వివరములకు: శోభనాచల పిక్చర్సు - మదరాసు

★

## వస్తోంది!

# లక్ష్మమ్మ

శ్రీమతి కృష్ణవేణి * కుమారి రుక్మిణి * డి. హేమలత * విజయలక్ష్మి
డా॥ సుబ్బారావు * నారాయణరావు * లింగమూర్తి * వంగర
బేబి నిర్మల * బేబి సుమిత్ర

శోభనాచల & యం. ఆర్. ఎ. వారి చిత్రం

వివరములకు: శోభనాచల పిక్చర్సు - మద్రాసు


Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press, 170 Thipparajuvari st. Nellore.